31వ వసంతంలోకి

# చురకలు

కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్లా

ఆదివారం 07 జూన్ 2026 పేజీలు : 8

## కేటీఆర్ డైవర్షన్ పాలిటిక్స్ మానుకో

- దమ్ముంటే విచారణ చేయించమను
- రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి



**చురకలు, విలేఖరి, వెల్గటూర్, జూన్ 06 :** బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెం ట్ కేటీఆర్ డైవర్షన్ పాలిటిక్స్ మాను కోవాలని,రాష్ట్ర సాంఘీక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారం లోకి వచ్చిన తర్వాత సింగరేణిలో రూ.1600 కోట్ల అవినీతి జరిగిందని కేటీఆర్ చేసిన వ్యాఖ్యలపై జగిత్యాల జిల్లా ఎండపల్లి మండలం కొత్తపేటలో శనివారం మీడి యా అడిగిన ప్రశ్నలకు మంత్రి స్పంది స్తూ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీ ఆర్ కేంద్ర ప్రభుత్వానికి ఉత్తరం రాసే బదులు ప్రత్యక్షంగా పరోక్షంగా బీఆర్ఎస్ కు సహకరిస్తున్న బిజెపి ప్రభుత్వంతో విచారణచేయిం చమని కోరాలన్నారు. బీఆర్ఎస్ పార్టీ

-2లో

## 4 రోజుల్లో ప్రజా సమస్యల పరిష్కారం

- త్వరలో మరో 3 లక్షల మందికి పెన్షన్లు, మహిళా సాధికారతకు ప్రభుత్వం పెద్దపీట
- భూపాలపల్లి 'ప్రజా దర్బార్'లో మంత్రి సీతక్క, కలెక్టర్



**చురకలు ప్రతినిధి, జయశంకర్ భూపాలపల్లి, జూన్ 06 :** ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను వారి వద్దకే వెళ్లి తెలుసుకుని, త్వరితగతిన పరిష్కరించడమే 'ప్రజా దర్బార్' ముఖ్య ఉద్దేశ్యమని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి ధనసరి అనసూయ (సీతక్క) తెలిపారు. శనివారం భూపాలపల్లి మండలం గుర్రంపేట రెవెన్యూ పరిధిలోని పలు గ్రామాల ప్రజల సమస్యల పరిష్కారానికి ఏర్పాటు చేసిన ప్రజా దర్బార్‌లో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, ఐటిడిఎ పి.ఓ లెనిన్ వత్సల్ టొప్పో లతో కలిసి మంత్రి పాల్గొన్నారు.ఈ సం దర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ.. ములుగు నియోజకవర్గంలో ఇప్పటి వరకు 70 గ్రామాల్లో ప్రజా దర్బార్‌లు నిర్వహించామని, ప్రజలు తెచ్చిన సమస్యలను సమీక్షించి నాలుగు రోజుల్లో పరిష్కరించేలా చర్యలు తీసుకుంటున్నా మని చెప్పారు. నియోజకవర్గంలో ఇప్ప టికే లక్ష మందికి పెన్షన్లు ఇచ్చామని, త్వరలోనే ఒంటరి మహిళలు, వృద్ధులకు తొలి విడత ప్రాధాన్యత ఇస్తూ మరో 2 నుండి 3 లక్షల మందికి పెన్షన్లు మంజూరు చేస్తామని ప్రకటించారు.గత రెండేళ్లలో మహిళా సంఘాలకు రూ.61 వేల కోట్ల రుణాలు అందించామని, ప్రస్తుతం రూ.10 లక్షల వరకు వడ్డీ లేని రుణాలు ఇస్తున్నామని మంత్రి తెలిపారు. ఉచిత బస్సు ప్రయాణ పథకం రెండేళ్లు పూర్తవుతున్న సందర్భంగా హైదరాబాద్‌లో జరిగే మహిళా సదస్సులో సంఘాలకు 554 బస్సులను అందజేయనున్నట్లు వెల్లడించారు. అలాగే మహిళా సంఘాల రూ.600 కోట్ల వడ్డీ బకాయిలను విడుదల చేస్తామన్నారు. మహిళా సంఘాల సభ్యులకు రూ.5 లక్షల బీమా, రేషన్ కార్డు ఉన్న కుటుంబాలకు ఆసరాగా రూ.5 లక్షల బీమా పథకాలను సీఎం రేవంత్ రెడ్డి ప్రారంభించారని గుర్తుచేశారు. ఇందిరమ్మ ఇళ్ల దరఖాస్తులను పరిశీలించి 10 రోజుల్లో మంజూరు చేస్తామని, 'ఇందిరమ్మ ఇల్లు లేని గ్రామం ఉండకూడదు' అనేదే ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు.ప్రభుత్వం చేపట్టిన 99 రోజుల ప్రణాళిక కార్యక్రమం ద్వారా గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనకు ప్రత్యేక కృషి చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. జూన్ 4, 6, 8, 10 తేదీలలో గ్రామసభలు నిర్వహించి ఇందిరమ్మ ఇళ్లు, పెన్షన్లు, రేషన్ కార్డుల దరఖాస్తులను స్వీకరిస్తున్నామని చెప్పారు. జూన్ 12తో ఈ ప్రణాళిక ముగియనుండటంతో సమస్యలను త్వరగా పరిష్కరిస్తామన్నారు. అలాగే జూలై 31 నాటికి ప్రాథమిక ఓటరు జాబితా సిద్ధం చేసి, అక్టోబర్‌లో తుది జాబితా విడుదల చేస్తామని కలెక్టర్ పేర్కొన్నారు.జిల్లా అటవీశాఖ అధికారి నవీన్ రెడ్డి, అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, ఆర్డీవో హరికృష్ణ తదితర అధికారులు పాల్గొన్నారు.

### కొత్తపేటలో

## శివాజీ విగ్రహావిష్కరణ





**చురకలు, విలేఖరి, వెల్గటూర్, జూన్ 06 :** చత్రపతి శివాజీ వీరయోధుడిని నేటితరం యువత ఆదర్శంగా తీసుకొని లక్షాలను సాధించాలని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్డూరి లక్ష్మణ్ కుమార్ పేర్కొన్నారు.జగిత్యాల జిల్లా ఉమ్మడి వెల్గటూర్ మండలం కొత్తపేట గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన ఛత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహాన్ని మంత్రి అడ్లూరి శనివారం ఆవిష్కరించారు.చత్రపతి శివాజీ విగ్రహ ఏర్పాటుకు సహకరించిన వారిని అభినందించారు. చత్రపతి శివాజీ వీరోచిత పోరాటమే నేడు మనం స్వేచ్ఛగా జీవించ డానికి కారణమన్నారు.ధర్మపురి నియోజకవర్గంలో సాగునీటి ప్రాజెక్టుల పూర్తికి కృషి చేస్తున్నట్టు మంత్రి అడ్లూరి వివరించారు. మేడారం రిజర్వాయర్ నుండి కొత్తపేట వరకు 11 గ్రామాలకు ఉపయోగపడే సాగునీటి పనులు త్వరలోనే పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. ముంజంపల్లి

-2లో

### నీట్-2026 పరీక్ష ఏర్పాట్లను

## పకడ్బందీగా నిర్వహించాలి






**చురకలు ప్రతినిధి కరీంనగర్ జూన్ 6 :** రాష్ట్రంలో నీట్-2026 పరీక్ష ఏర్పాట్లను పకడ్బందీగా నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి రామకృష్ణారావు అన్నారు. శనివారం హైదరాబాద్ నుండి అదనపు డి జి పి మహేష్ భగవత్, పౌరసరఫరాల కమిషనర్ స్టీఫెన్ రవీంద్ర, ఇతర ఉన్నతాధికారులతో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లు, సి.పి.లు, ఇతర అధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా నీట్-2026 పరీక్ష నిర్వహణ ఏర్పాట్లు, వరి ధాన్యం కొనుగోలు, జూన్ 9న సికింద్రాబాద్ పరేడ్ మైదానంలో నిర్వహించనున్న రాష్ట్ర ముఖ్యమంత్రి సభ అంశాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు.కరీంనగర్ కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్ నుంచి వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం అడిషనల్ కలెక్టర్ రెవెన్యూ శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా జూన్ 21వ తేదీన జరగనున్న నీట్-2026 పరీక్షకు 24 పట్టణాలలో 208 పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని, 72 వేల 956 మంది విద్యార్థులు

-2లో

### బాలబాలికల సంరక్షణ

## మనందరి సమిష్టి బాధ్యత

**-మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి**

**మహిళల, బాలిక అభద్రతే మా బాధ్యత : సీపీ గౌష్ ఆలం, ఐపీఎస్**




**చురకలు విలేఖరి, తిమ్మాపూర్ జూన్ 06 :** బాలబాలికలబ సంరక్షణ మనందరి సమిష్టి బాధ్యత కావాలని మానకొండూర్ ఎమ్మెల్యే, టీపీసీసీ ఎస్సీ సెల్ చైర్మన్ డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ పిలుపునిచ్చారు. శనివారం మానకొండూర్ మండల కేంద్రంలోని కేఎస్ కన్వెన్షన్ లో కరీంనగర్ పోలీస్ కమిషనరేట్ ఆధ్వర్యంలో బాల పంచాయ తీపై నిర్వహించిన అవగాహన సదస్సను ఆయన ప్రారంభించారు. అనంతరం హ్యాండ్ బుక్ ను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా డాక్టర్ కవ్వంపల్లి మాట్లాడుతూ బాలల హక్కుల పరిరక్షణ, వారి భద్రత,సమగ్ర అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలన్నారు. పిల్లలపై జరుగుతున్న వివిధ రకాల దౌర్జన్యాలు, బాల కార్మిక వ్యవస్థ, బాల్య వివాహాలు, ఆన్‌లైన్ వేధింపులు వంటి సమస్యలను అరికట్టేందుకు ప్రభుత్వం, పోలీసు శాఖ, విద్యాసంస్థలు, తల్లిదండ్రులు సమన్వయంతో పనిచేయా ల్సిన అవసరం ఉందన్నారు. పిల్లల హక్కులపై అవగాహన పెంపొందించడం ద్వారా వారి భవిష్యత్తును మరింత సుర క్షితంగా తీర్చిదిద్దవచ్చని ఆయన పేర్కొ న్నారు. ప్రతి గ్రామంలో, ప్రతి పాఠశాల లో బాలల సమస్యలను గుర్తించి, వెంట నే పరిష్కరించే వ్యవస్థను బలోపేతం చేయాలని సూచించారు. బాలల అభిప్రాయాలకు విలువనిస్తూ, వారి ఆలోచన లకు వేదిక కల్పించేందుకు బాల పంచా యతీలు ఎంతో ఉపయోగ పడతాయని అన్నారు."బాలల హక్కుల పరిరక్షణకు, వారిలో

-2లో

## శ్రీ ఆదివరహస్వామి వద్ద అభివృద్ధి పనులు ప్రారంభం



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ జూన్ 6 :** కమాన్ పూర్ మండల కేంద్రంలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీ ఆదివారహ దేవస్థానం అభివృద్ధి పనులకు శనివారం శ్రీకారం చుట్టారు.కమాన్ పూర్ ఆదివారహ దేవస్థానంలో అభివృద్ధి పనులను ఆలయ చైర్మన్ ముస్త్యాల దామోదర్ మరియు డైరెక్టర్లు ప్రారంభించారు. గత పాలకవర్గ సమావేశంలో తీసుకున్న అభివృద్ధి పనులలో మొదటగా ఆలయ పైప్లైన్ నిర్మాణం మరియు భక్తులు స్నానలు చేయు ప్రదేశం మరియు కాళ్లు కడుక్కునే ప్రదేశం నిర్మాణ పనులను ప్రారంభించారు. గుడి అభివృద్ధిలో భాగంగా ఆలయ పరిసరాలనూ జేసీబీతో శుభ్రం చేపించారు.. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ మరియు డైరెక్టర్లు తీగల రాజయ్య, బొజ్జ సతీష్, కొంతం శ్రీనివాస్, సదయ్య, తదితరులు పాల్గొన్నారు.

## ఇన్స్ట్రక్టర్ ఆయా పోస్టులకు దరఖాస్తు చేసుకోండి



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ జూన్ 6** : కమాన్ పూర్ మండలంలోని రొంపి కుంట ప్రాథమిక పాఠశాలలో ప్రీ ప్రైమరీ ఇన్స్రక్టర్ పోస్టులకు దరఖాస్తు చేసుకోవాలి కమాన్ పూర్ మండల విద్యాధికారి ఇల్లందుల విజయకుమార్ ఒక ప్రకటనలో కోరారు. ఈ నియామకం తాత్కాలికంగా 10 నెలలపాటు గౌరవ వేతనం ఇవ్వడం జరుగుతుందని తెలిపారు ఇందులో ప్రీ ప్రైమరీ ఇంట్రక్టర్ ఒకటి మరియు ఆయా పోస్ట్ ఒకటి కలదని పేర్కొన్నారు. ప్రీ ప్రైమరీ ఇన్స్ట్రక్టర్ పోస్టుకు ఇంటర్మీడియట్ లేదా సమాన అర్హత, శిక్షణ అర్హత ఉన్న వారికి ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందని పేర్కొన్నారు. అలాగే ఆయా ఉద్యోగానికి కనీసం ఏడో తరగతి ఉత్తీర్ణులై 18 సంవత్సరాల నుండి 44 సంవత్సరాల ఎంపిక ఉంటుందని పేర్కొన్నారు. దరఖాస్తు చేసుకునేవారు అదే జిల్లా, అదే మండలం,అదే గ్రామానికి చెందిన వారు కమాన్ పూర్ స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులకు దరఖాస్తు చేసుకోవాలని ఇతర వివరాలకు 7780760835 నెంబర్కు సంప్రదించాలని కోరారు.

## గ్రామ పరిశుభ్రత అందరి బాధ్యత




**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ జూన్ 6 :** జూలపల్లి గ్రామ పరిశుభ్రత అందరి బాధ్యత అని గ్రామ సర్పంచ్ పోల్దాసరి వనిత సాయికుమార్ అన్నారు. శనివారం కమాన్ పూర్ మండలం జూలపల్లి గ్రామపంచాయతీ కార్యాలయం ఆవరణలో ప్రభుత్వ ఆదేశాల ప్రకారం జూలపల్లి సర్పంచ్ పోలుదాసరి వనిత సాయికుమార్ ఆధ్వర్యంలో గ్రామసభ నిర్వహించడం జరిగింది. ఈ గ్రామ సభకు కమాన్ పూర్ ఆర్ఐ స్రవంతి ఎన్ పి డి సి ఎల్ ఎల్ ఐ సత్యనారాయణ రావు, ఏఎస్ఐ ఖలీల్ ఖాన్ వారు ఆర్డబ్ల్యూఎస్ ఏఈ ప్రణవ్ జిపిఓ నాగరాజు, పంచాయతీ కార్యదర్శి సదయ్య, వార్డు సభ్యులు వేముల సత్యనారాయణ ,ఇరుగురాల రమేష్, ఇరుగురాల జీవనజ్యోతి, సాగర్ల సౌజన్య సాగర్ల రామబొల్లంపల్లి సంతోష్ కుమార్ ,సంతోష్ కుమార్,. సొప్పరి, కారోబార్ బర్ల భూమయ్యఉపాధి హామీ లక్ష్మణ్ అంగన్వాడి టీచర్లు ఆశా కార్యకర్తలు వివో ఏలు గ్రామ ప్రజలు మహిళలు పాల్గొని వివిధ అంశాలను ఓటర్ లిస్ట్ జాబితా ఎస్ ఐ ఆర్ సీజనల్ వ్యాధులపై అవగాహన వర్షాకాలంలో అవలంబించవలసిన పద్ధతులు వివిధ అంశాలను చర్చించడం జరిగింది.

### బాలబాలికల సంరక్షణ

# మనందరి సమిష్టి బాధ్యత

**మొదటి పేజీ తరువాయి....**
నాయకత్వ వికాసానికి 'ఇదొక అద్భుతమైన వేదిక అని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ కార్యక్రమం ద్వారా పిల్లలు తమ గ్రామం, పాఠశాల, కుటుంబం, సమాజ పరమైన సమస్యలను స్వయంగా గుర్తించడమే కాకుండా ఆయా సమస్యలపై చర్చించి పరిష్కారాలను వెతకడం అద్భుతమని ఆయన పేర్కొన్నారు. ఆలోచనా శక్తిని, దృక్పథాన్ని విస్తృతపర్చుకోవడం వారిలో ఆత్మవిశ్వాసం మెండుగా పెరుగుతుందన్నారు. ఆరోగ్యం, విద్య, బాలల రక్షణ వంటి కీలక అంశాలపై పిల్లలు తమ అభిప్రాయాలను ధైర్యంగా వ్యక్తం చేస్తూ గ్రామాభివృద్ధిలో చురుకుగా భాగస్వాములు కావాలని ఎమ్మెల్యే కవ్వంపల్లి కోరారు.విద్యతో పాటు నైతిక విలువలు, సామాజిక బాధ్యతలపై కూడా పిల్లలకు అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. తల్లిదండ్రులు పిల్లలతో ఎక్కువ సమయం గడుపుతూ వారి సమస్యలను తెలుసుకోవాలని, సాంకేతికత వినియోగంలో జాగ్రత్తలు పాటించేలా మార్గనిర్దేశం చేయాలని సూచించారు.కరీంనగర్ పోలీస్ కమిషనరేట్ ఆధ్వర్యంలో బాలల హక్కులు, రక్షణ అంశాలపై నిర్వహిస్తున్న అవగాహన కార్యక్రమాలు అభినందనీయమని ఎమ్మెల్యే కొనియాడారు.

లిమహిళల,బాలిక భద్రతే మా బాధ్యత : సీపీ గౌష్ ఆలం

కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం మాట్లాడుతూ మహిళలు, బాలల భద్రత కల్పించడమే తమ బాధ్యత అని, అందుకే జిల్లా పోలీసు శాఖ మహిళలు, బాలికల రక్షణ, భద్రతకు అధిక ప్రాధాన్యత ఇస్తోందన్నారు. జిల్లాలో బాలికలను రక్షించేందుకు వినూత్న కార్యక్రమాలు ఇప్పటికే చపట్టామని, అందులో భాగంగానే 'స్నేహిత' అనే కార్యక్రమాన్ని పకడ్బందీగా అమలు చేస్తున్నామని ఆయన చెప్పారు. జిల్లాలోని పాఠశాలలు, కళాశాలల్లో ప్రత్యేకంగా 'సీక్రెట్ బాక్స్' లను ఏర్పాటు చేయాలని విద్యాసంస్థల యాజమాన్యాలను ఆదేశించామని సీపీ తెలిపారు.

విద్యార్థినులు తమకు ఎదురయ్యే ఎలాంటి సమస్యలనైనా, వేధింపులనైనా ఈ సీక్రెట్ బాక్సుల ద్వారా రాతపూర్వకంగా ఫిర్యాదు చేయాలని, ఈ బాక్సులకు తాళాలు వేసి ఉంచుతామని, వాటి తాళం చెవులు మహిళా కానిస్టేబుళ్ల ఆధీనంలోనే ఉంటాయని,ఈ విషయంలో ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ఆయన స్పష్టం చేశారు. మహిళలు, విద్యార్థినులు ఎలాంటి వేధింపులు ఎదురైనా అధైర్యపడకుండా తక్షణమే షీ టీమ్స్ సేవలను వినియోగించుకోవాలని సీపీ సూచించారు. బాధితులు నేరుగా కాకుండా మొబైల్ నంబర్ 8712670759 ద్వారా వాట్సాప్ లేదా కాల్ చేసి ఫిర్యాదు చేస్తే సత్వర చర్యలు తీసుకుంటామని, ఫిర్యాదు చేసిన వారి వివరాలను గోప్యంగా ఉంచుతామని, అందు వల్ల నిర్భయంగా ఫిర్యాదు చేయవచ్చని సీపీ పేర్కొన్నారు. జిల్లా అదనపు కలెక్టర్ డి. శ్రీనివాస్ రెడ్డి, చైల్డ్ వెల్ఫేర్ కమిటీ చైర్ పర్సన్ ధనలక్ష్మి, చైల్డ్ ప్రొటెక్షన్ అధికారి పర్వీన్, ఏసీపీ విజయకుమార్, ఇన్స్పెక్టర్లు శ్రీలత, పుల్లయ్య, రమేష్‌లతో పాటు షీ టీమ్స్, యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ విభాగానికి చెందిన సభ్యులు, మహిళలు, బాలలు పాల్గొన్నారు.

### నీట్-2026 పరీక్ష ఏర్పాట్లను

# పకడ్బందీగా నిర్వహించాలి

**మొదటి పేజీ తరువాయి....**
హాజరు కానున్నారని, ఇందుకు తగిన ఏర్పాట్లతో సిద్ధంగా ఉండాలని తెలిపారు. పరీక్ష నిర్వహణకు పకడ్బందీగా బందోబస్తు ఏర్పాటు చేయాలని, రాష్ట్ర, జిల్లా సమన్వయ కమిటీలు అందుకు అనుగుణంగా పని చేయాలని తెలిపారు. సోషల్ మీడియాలో వచ్చే వదంతులపై తక్షణమే స్పందించాలని, వదంతులు వ్యాప్తి కాకుండా చూడాలని తెలిపారు. ప్రభుత్వ సంస్థలలో మాత్రమే పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేయాలని, పరీక్ష కేంద్రాలలో సి సి కెమెరాలు ఏర్పాటు చేయాలని, అంతర్జాతీయ యోగా దినోత్సవం దృష్ట్యా పరీక్ష నిర్వహణకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని తెలిపారు. పరీక్ష రోజున ప్రశ్న పత్రాల తరలింపు, అభ్యర్థుల రిజిస్ట్రేషన్, బయోమెట్రిక్ వెరిఫికేషన్, అభ్యర్థుల తనిఖీ, బందోబస్తు తదితర ఏర్పాట్లను ఎలాంటి ఇబ్బందులు లేకుండా చేపట్టాలని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా ఇప్పటి వరకు 71 లక్షల మెట్రిక్ టన్నుల వరి ధాన్యం కొనుగోలు చేసి 4 వేల 488 వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను మూసి వేయడం జరిగిందని తెలిపారు. ఇప్పటి వరకు 10 లక్షల 58 వేల మంది రైతుల ఖాతాలలో 13 వేల 577 కోట్ల రూపాయల కనీస మద్దతు ధర జమ చేయడం జరిగిందని, మిగిలిన ధాన్యాన్ని కూడా త్వరితగతిన కొనుగోలు చేసి కొనుగోలు ప్రక్రియ ఎలాంటి ఆటంకాలు లేకుండా పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు.

రాష్ట్రంలోని ప్రతి మండల మహిళా సమాఖ్యకు 1 చొప్పున 553 బస్సులను మంజూరు చేయడం జరిగిందని, ఈ బస్సులను జూన్ 9వ తేదీన సికింద్రాబాద్ లోని పరేడ్ గ్రౌండ్స్ లో రాష్ట్ర ముఖ్యమంత్రి చేతుల మీదుగా మహిళా సమాఖ్య సభ్యులకు లాంఛనంగా అందజేయడం జరుగుతుందని తెలిపారు. ఈ సభకు సంబంధించిన ఏర్పాట్లు, సభకు మహిళా సమాఖ్య సభ్యుల తరలింపుపై ఆయా జిల్లాల గ్రామీణ అభివృద్ధి అధికారులు, ఆర్ టి సి రీజినల్ మేనేజర్లు సమన్వయంతో పని చేసి సభను విజయవంతం చేయాలని తెలిపారు. జూన్ 12న రాష్ట్రంలోని పాఠశాలల పునః ప్రారంభానికి విద్యార్థులకు అందజేయవలసిన యూనిఫామ్ లతో సిద్ధంగా ఉండాలని తెలిపారు. అదనపు డి జి పి మాట్లాడుతూ పరీక్షా కేంద్రాలలో సి సి కెమెరాలు ఏర్పాటు చేయడం జరుగుతుందని, సోషల్ మీడియాలో అసత్య ప్రచారాలకు ఎప్పటికప్పుడు స్పందించి చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. మహిళా అభ్యర్థుల తనిఖీలో మహిళ కానిస్టేబుల్ అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి నర్సింగారావు డిఎం రజనీకాంత్ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి వెంకటరమణ పాల్గొన్నారు.

### కొత్తపేటలో

# శివాజీ విగ్రహావిష్కరణ

**మొదటి పేజీ తరువాయి...**
మారేడుపల్లి గ్రామాలకు సాగునీరు అందించే 11ఎల్, కాలువ పనులు కూడా పూర్తి చేయడానికి చర్యలు తీసుకుంటున్నామని మంత్రి వివరించారు. పత్తిపాక రిజర్వాయర్, అక్కపల్లి ఎత్తిపోతల పథకంతో పాటు రోళ్ళ వాగు ప్రాజెక్టు పూర్తి చేసి నియోజకవర్గంలోని ప్రతి గ్రామానికి సాగునీటిని అందించాలని ఇటీవల నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డిని కలిసి విన్నవించినట్లు మంత్రి అడ్లూరి తెలిపారు. కొత్తపేట గ్రామంలో సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మహేందర్ రెడ్డి,రాంబాబు, హనుమంతరావు, కాంగ్రెస్ నాయకులు జెల్లి శేఖర్, గోపాల్ రెడ్డి, శైలెందర్ రెడ్డి, గ్రామయువకులు, తదితరులు పాల్గొన్నారు.

### కేటీఆర్ డైవర్షన్

# పాలిటిక్స్ మానుకో

**మొదటి పేజీ తరువాయి...**
రోజురోజుకి ప్రజల్లో విశ్వాసం కోల్పోవ డంతో పార్టీ ఉనికి కాపాడుకోవడా నికి కేటీఆర్ ప్రభుత్వంపై తప్పుడు ఆరోపణ లతో డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నా రని మంత్రి అడ్లూరి విమర్శించారు. మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ ఫామ్ హౌజ్ కు పరిమితం కావడం, ఇంట్లో కుటుంబ గొడవల నేపథ్యంలో ఏం చేయాలో తెలియక కెటిఆర్ ప్రభుత్వంపై బురదజల్లే ప్రయత్నం చేస్తున్నా డని మంత్రి అడ్లూరి లక్ష్మన్‌కుమార్ ఆరోపించారు.ఈ కార్యక్ర మంలో కొత్తపేట గ్రామ సర్పంచ్ మహేందర్ రెడ్డి,ఎండపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జెల్లి శేఖర్, సీనియర్ నాయకులు గోపాల్ రెడ్డి, శైలెందర్ రెడ్డి, శ్రీనివాస్ తదితర నాయకులు పాల్గొన్నారు.

# ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గిద్దాం పర్యావరణాన్ని కాపాడుకుందాం

**-హిందూ సమ్మేళనం నిర్వహణ దాతలకు జూట్ బ్యాగుల పంపిణీ**



**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం జున్ (06) :** ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గిద్దాం పర్యావరణాన్ని కాపాడుకుందామని హిందూ సమ్మేళనం నిర్వహణ కమిటీ సభ్యులు అన్నారు. శనివారం జగిత్యాల జిల్లా ఇబ్రహింపట్నం మండలం లోని వేములకుర్తి గ్రామంలో ఇటివల హిందూ సమ్మేళన కమిటీ ఆధ్వర్యంలో హిందూ సమ్మేళనం జరగగా సమ్మెలనం నిర్వహకోసం సహకారాన్ని అందించిన దాతలకు జుట్ బ్యాగ్ లను పంపిణీ చేయగా కార్యక్రమం ను గ్రామ సర్పంచ్ తరి రామనుజం ప్రారంభం చేశారు.అనతరం ఇంటిటికీ వెళ్ళి దాతలకు అందచేశారు.పర్యవరణ రక్షణ కోసం ప్రతిఒక్కరు కృషి చేసి ప్లాస్టిక్ వినియోగంను తగ్గించి ఈచిన్న మార్పు రెపటీ తరం కు నాది కావలని సుచించారు.ఈకార్యక్రమంలో హిందూ సమ్మెలన సమితి అధ్యక్షుడు కోటగిరి అశోక్,గుమ్మల తిరుపతి, కోటగిరి రమేష్,అకు రాజేంధర్ ,రెడ్డవేన అజయ్,అంకతి భరత్ కుమార్, పుప్పాల వెంకటేష్,ఎడిపెల్లి మురళి,కోంపెల్లి రాజం,దోనికెన రాజేష్,పంచాయతీ కార్యదర్శి బలచందర్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో స్టీల్ బ్యాంక్ ఏర్పాటు

**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం జున్ (06) :** జగిత్యాల జిల్లా ఇబ్రహింపట్నం మండలం లోని గోదుర్ గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో స్టీల్ బ్యాంక్ ను శనివారం ఏర్పాటు చేశారు.ఈ స్టీల్ బ్యాంక్ నిర్వహణ బాధ్యతను శ్రీ వినాయక మహిళా సంఘం వారికి అప్పగించారు.స్టీల్ ప్లేట్లు, స్టీల్ గ్లాసులు శ్రీ వినాయక మహిళా సంఘం వి ఓ త్రివేణి వద్ద అందుబాటులో ఉంటాయని గ్రామ సర్పంచ్ బండి రాజేష్ తెలిపారు. ఈసందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ పర్యవరణం రక్షణ లో బాగాంగ ప్లాస్టిక్ నిషేధం చేస్తు మీ ఇంట్లో జరిగే శు భకార్యాలకు, అశుభ కార్యాలకు శ్రీ వినాయక మహిళా సంఘం వారిని సంప్రదించి స్టీల్ ప్లేట్లు, స్టీల్ గ్లాసులు పండుగలు కావచ్చు,ఇతర కార్యక్రమాలు కావచ్చు – మీ ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని, ప్లాస్టిక్ నిషేధానికి గ్రామ పంచాయతీకి సహకరించాలని,ప్రజలకు ఇబ్బంది కలగకూడదనే ఉద్దేశంతో ప్రత్యామ్నాయంగా గ్రామ పంచాయతీ తరఫున ఈ స్టీల్ బ్యాంక్ ఏర్పాటు చేశామన్నారు.రేపటి నుండి కిరాణా షాపులలో సింగిల్ యూజ్ ప్లాస్టిక్ అమ్మినా, మీ శుభ, అశుభ కార్యక్రమాలలో వినియోగించినా కచ్చితంగా 5 వేలు రూపాయల



జరిమానా విధించబడుతుందన్నారు.మన అందరి ఆరోగ్యాన్ని, మన పిల్లల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని చేస్తున్న కార్యక్రమం. ప్రతి ఒక్కరూ దీనికి బాధ్యతగా సహకరించాలన్నారు. ఈకార్యక్రమంలో ఉపసర్పంచ్ ఓంకారి లక్ష్మణ్,వార్డుల సభ్యులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్ఎంఎంఎస్‌కు

# కుమ్మరిపల్లె ఆదర్శ విద్యార్థుల ఎంపిక









**చురకలు, విలేఖరి, వెల్గటూర్, జూన్ 06 :** జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండలం కుమ్మరిపల్లె ఆదర్శ పాఠశాలకు చెందిన నలుగురు విద్యార్థులు గుడా సాత్విక, బుర్ర సాయి ఆదిత్య, కట్కూరి శ్రీరామ్, మేడి హారిక ఎన్ఎంఎం ఎస్ (నేషనల్ మీన్స్ కమ్ మెరిట్ స్కాలర్ షిప్)కు ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ కృష్ణప్రసాద్ తెలిపారు. వీరి ఎంపికతో పాఠశాలకు మంచి గుర్తింపు వచ్చిందని, భవిష్యత్తు లో విద్యార్థులు మరిన్ని విజయాలుఅందిపుచ్చుకునేలా కృషిచేస్తామని తెలిపారు. స్కాలర్ షిప్ కు ఎంపికైన విద్యార్థులను ప్రిన్సిపాల్ తోపాటు అధ్యాపకులు అభినందించారు.

## ప్రభుత్వ పథకాలను

# ప్రజల సద్వినియోగం చేసుకోవాలి




**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డి పేట జూన్ 06 :** రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట మండలంలో వివిధ గ్రామాలలో జరిగిన 99 రోజుల ప్రణాళిక గ్రామసభలలో మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ ఎస్కే సబేరా బేగం మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలను ప్రజల సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు ఈ సందర్భంగా నారాయణపూర్ గ్రామంలో ఉపాధి నిధుల కింద ధోబి ఘాటుకు 5 లక్షల రూపాయలు మురికి కాలువ నిర్మాణానికి 5 లక్షల రూపాయలు మంజూరయ్యాయని అన్నారు అలాగే సింగారం గ్రామంలోని ప్రాథమిక పాఠశాల ప్రహరీ గోడ నిర్మాణానికి 4 లక్షల రూపాయలు మంజూరు కావడం జరిగిందని అన్నారు సింగారం గ్రామంలో మంచినీరు కలుషితం అవుతుందని వ్యాధులు వస్తున్నాయని మాజీ సర్పంచ్ మల్లేశం తెలుపగా ఆర్డబ్ల్యూఎస్ డీఈ పావనితో మాట్లాడారు అదే మాదిరిగా కోరుట్ల పేట గ్రామంలో మహిళా సంఘాలు వడ్ల కొనుగోలులో విజయవంతం చేసినందుకు అభినందించారు బండ లింగంపల్లి గ్రామంలో నాలుగు ఐకెపి భవనాలు సిసి రోడ్లు ప్రభుత్వం ద్వారా మంజూరు కాగా త్వరితగతిన సర్పంచ్ నర్సగౌడ్ పూర్తి చేస్తున్నారని అభినందించారు రాచర్ల బొప్పాపూర్ గ్రామంలో అభివృద్ధి పనులకు నిధులను మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో మండల సర్పంచ్ ల ఫోరం అధ్యక్షులు దొమ్మాటి నర్సయ్య తహసిల్దార్ సుజాత ఎంపీడీవో సత్తయ్య ఎంఈఓ కృష్ణ హరి ఏ వో రాజశేఖర్ ఏపీవో కొమరయ్య వైస్ చైర్మన్ గుండాటి రామ్ రెడ్డి సర్పంచులు ఇల్లందుల గీతాంజలి. ప్రమీల మేడిపల్లి జ్యోతి కొండ రమేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రగతి ప్రణాళిక గ్రామ సభలు



**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం జూన్ (06) :** ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలంలోని ఎర్దండి, ములరాంపూర్, బర్దిపూర్,వేములకుర్తి ,వర్షకొండ గ్రామలలో శనివారం గ్రామసభలు ప్రత్యేక అదికారులు నిర్వహించారు.వేములకుర్తి గ్రామంలో తహశీల్దార్ వరప్రసాద్,వర్ష కొండ గ్రామంలో ఎంపిడివో సి హెచ్ గణేష్ , ఎర్దండి మూలరాంపూర్ గ్రామంలో ఎంపిఓ రామకృష్ణ రాజు,బర్దిపూర్ గ్రామం లో డిప్యూటీ తహశీల్దార్ ప్రసాద్ లు గ్రామ సభలలో పాల్గొన్నారు. వర్షాకాల సన్నద్ధత,సురక్షిత త్రాగునీరు, ఘన వ్యర్థాల నిర్వహణ, జల సంరక్షణల వన సంరక్షణ,మొక్కల పెంపకం వనమహోత్సవం, ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ, వరద నివారణ చర్యలు వంటి వదలకు అంశాల గురించి చర్చించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ లు పోనకంటి చిన్న వెంకట్, తరి రామానుజం, కల్లెడ గంగాధర్, సంగం అమృత, కానుగంటి లాస్య ప్రియ, పంచాయతీ కార్యదర్శులు నిరోషా, ప్రసాద్, దివాకర్, బాలచందర్, దౌడ ప్రవీణ్ కుమార్, ఉపసర్పంచులు బర్మ మల్లయ్య,భీంఖర్ అఖిల్, రాజరెడ్డి, వార్డ్ సభ్యులు, గ్రామ ప్రజలు,మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# రాజక్కపల్లెలో ప్రత్యేక గ్రామ సభ



**చురకలు, విలేఖరి, వెల్గటూర్, జూన్ 06 :** జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండలం రాజక్కపల్లె లో శనివారం ప్రత్యేక గ్రామ సభ సర్పంచ్ దోరిశెట్టి మల్లేశం అధ్యక్షతనజరిగింది.ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా నిర్వహించిన ఈ సభలో వర్షాకాలం ముందస్తు చర్యలు, ఘనవ్యర్థాలనిర్వహణ, సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నిషేధం, జల సంరక్షణ, వన మహోత్సవం, పర్యావరణ పరిరక్షణ, సురక్షిత తాగునీరు, ఎల్నినో కారణంగా వ్యవసాయంలోతీసుకోవలసిన జాగ్రత్తలు,మహిళా సంరక్షణ,అరైవ్,అలైవ్ వివిధ అంశాలపై చర్చించారు. కార్యక్రమంలో ఎం ఈ ఓ ప్రభాకర్,ఆర్ఐ,రాజేశ్వరి, రాంరెడ్డి, ఏ ఈ ఓ రవళి, ఉప సర్పంచ్ మర్రి పోచయ్య,పాలక వర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# బదిలీపై వెళ్తున్న బ్యాంక్ అధికారికి సన్మానం



**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం జున్ (06) :** జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండల కేంద్రం లోని సహకారసంఘ బ్యాంకు లో ఫిల్ అదికారి గా పనిచేస్తున్న మారుతి ఇటివల బదిలి కాగ శనివారం అయనను ఇబ్రహింపట్నం మండలం యామపుర్ సహకారసంఘ చైర్మన్ అంకతి రాజన్న శాలువతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. మారుతి బ్యాంకు పరిధిలో వినియోగదారులకు అందించిన సేవలను గుర్తు చేశారు.ఈకార్యక్రమంలో బ్యాంకు మేనేజర్ రామకృష్ణ, సిబ్బంది సాయి, ఖాతాదారులు బుర్రి లక్ష్మీ నారయణ,గుడ రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యమకారుల ఆత్మీయ సమ్మేళనాన్ని విజయవంతం చేయాలి

**-ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఇన్చార్జి డాక్టర్ కావటి సతీష్**




**చురకలు ప్రతినిధి,మంథని, జూన్ 6 :** జూన్ 21న హైదరాబాదులో జరిగే తెలంగాణ ఉద్యమకారుల ఆత్మీయ సమ్మేళనాన్ని విజయవంతం చేయాలని తెలంగాణ ఉద్యమకారుల సంఘం ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఇన్చార్జి డాక్టర్ కావటి సతీష్ పిలుపునిచ్చారు. శనివారం మంథని ప్రెస్‌క్లబ్‌లో నిర్వహించిన పాత్రికేయుల సమావేశం లో కావటి సతీష్ మాట్లాడుతూ ప్రభుత్వం నియమించిన కేకే కమిటీ ఉద్యమకారులకు వెంటనే సమగ్ర న్యాయం చేయాలని కోరారు. త్వరలో మంథని మండల ఉద్యమకారుల కమిటీ ఏర్పాటు చేయడం జరుగుతుందని పార్టీలకతీతంగా ఉద్యమకారులు రావాల్సిందిగా కోరుతున్నామన్నారు. నకిలీ ఉద్యమకారులను ఏరి వేసేందుకు అసలైన ఉద్యమకారులను గుర్తింపు లభించేందుకు శతవిధాలా ప్రయత్నం చేస్తున్నామన్నారు.తెలంగాణ ఉద్యమం లో పాల్గొన్న ఉద్యమకారులకు 250 గజాల ఇంటి స్థలంతో పాటు, ఉద్యమ రాష్ట్రాలైన ఛత్తీస్గఢ్, జార్ఖండ్, అస్సాం రాష్ట్రంలో ఇస్తున్నట్లుగా తెలంగాణలో సైతం పింఛన్ సౌకర్యాన్ని కల్పించాలని కోరారు. ఉద్యమ సమయంలో పోలీస్ కేసులతో ఉద్యోగ అవకాశాలు రాక ఇబ్బందులు పడ్డ ఉద్యమకారులకు ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు నోటిఫికేషన్లలో 10 శాతం రిజర్వేషన్లు కల్పించాలని ఆయన పేర్కొన్నారు. అనంతరం ఉద్యమ నాయకులు తోకల మల్లేష్ మాట్లాడుతూ తప్పనిసరిగా నకిలీ ఉద్యమకారులను ఏరివేస్తామన్నారు.ప్రభుత్వం కాల యాపన చేయకుండా వెంటనే ఉద్యమకారులను గుర్తించి భూమితో పాటు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసి ఆదుకోవాలని అన్నారు.అదేవిధంగా ఉద్యమకారులకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేసి రుణాలు అందించి జీవనోపాధి కల్పించాలన్నారు. కేకే కమిటీని నియమించిన ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డికి,మంత్రి శ్రీధర్ బాబుకు కృతజ్ఞతలు తెలుపుతున్నా మన్నారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారులు చిదురాల మధుకర్ రెడ్డి, ముస్కె ఈశ్వరమ్మ, మిరాల రాంరెడ్డి, అక్కపాక సంపత్, ఆకుల అరుణ్, కొరవేన కుమార్, కట్టెకోళ్ల విజయ్, గద్దం మనోజ్, కొత్తకొండ నాగరాజు, రాసకొండ రవీందర్, మంతెన సాయికుమార్ లు పాల్గొన్నారు.

## కళాకారుడికి సన్మానం




**చురకలు ప్రతినిధి,మంథని, జూన్ 6 :** మంథనికి చెందిన ప్రముఖ గాయకుడిగా పేరుగాంచిన ఏట రవిని తెలంగాణ భాష సాంస్కృతికశాఖ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. శనివారం హైదరాబాద్ రవీంద్రభారతిలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్నటువంటి కళాకారులను ఘనంగా సన్మానం చేశారు. సాంస్కృతిక శాఖ డైరెక్టర్ ఏనుగు నరసింహారెడ్డి, ఏవో విజయ్ కుమార్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో మంథని పట్టణానికి చెందిన తెలంగాణ కళాకారుడు ఏట రవిని ఘనంగా సన్మానిస్తూ ప్రశంస పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో కళాకారులు దుబాసి శ్రీనివాస్, చిలుక సమన్న, మమత, మామిడి విష్ణు, అంజలి, మహేష్, నవీన్, తదితరులు పాల్గొన్నారు.

# ప్లాస్టిక్ నిర్మూలన అందరి బాధ్యత

**-జిల్లా అదనపు కలెక్టర్ చంద్రయ్య**



**చురకలు ప్రతినిధి, మంచిర్యాల, జూన్ 6 :** ప్లాస్టిక్ నిర్మూలన ప్రజలందరి బాధ్యత అని మంచిర్యాల జిల్లా అదనపు కలెక్టర్ చంద్రయ్య (స్థానిక సంస్థలు) అన్నారు. శనివారం బెల్లంపల్లి మున్సిపల్ పరిధిలో అమృత్ 2.0 పనులు,పంపు హౌస్, పట్టణం లోని జాతికుంట చెరువును ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా పట్టణంలో జరుగుతున్న అభివృద్ధి పనుల పురోగతిని పరిశీలించి స్థానిక అధికారులకు సూచనలు చేశారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా పట్టణంలోని 5,10,17,18, 24,28,29,31 వార్డులలో నిర్వహించిన సభలలో పాల్గొని అధికారులకు పలు సూచనలు చేశారు. మున్సిపల్ అధ్యక్షురాలు దావ స్వాతి, కమిషనర్ తన్వీరు రమేష్ లు మాట్లాడుతూ పట్టణంలో పరిశుభ్రత, పర్యావరణ పరిరక్షణ లో ప్రజల భాగస్వామ్యం కీలకమన్నారు. ప్రతి ఇంటిలో ఉత్పత్తి అయ్యే చెత్తను తడి, పొడి చెత్త, పారిశుద్ధ్య చెత్త, హానికారక శ్రద్ధగా వేరుచేసి మునిసిపల్ వాహనాలకు మాత్రమే అందించాలని కోరారు.రోడ్లపై,గాలి స్థలాల్లో, మురుగు నీటి కాలువలు చెత్త పడేయవద్దని ప్రజలకు సూచించారు. ప్లాస్టిక్ వినియోగం అధికంగా ఉన్న నేపథ్యంలో ప్లాస్టిక్ కవర్లు, గ్లాసుల వినియోగాన్ని పూర్తిగా నివారించాలని కోరారు. ఒకసారి ఉపయోగించి పారవేసే ప్లాస్టిక్ పదార్థాలు పూర్తిగా ఉండిపోవడానికి ఎన్నో ఏళ్లు పడుతుందని అన్నారు. బెల్లంపల్లి మున్సిపల్ లో సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నిషేధం అమల్లో ఉన్నందున ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు. చోట్ల నిర్వహించిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక గ్రామసభల్లో స్థానిక అధికారులు, వార్డు కౌన్సిలర్లు, ప్రజలు పాల్గొన్నారు.



## ఇందిరమ్మ విగ్రహం పునః ప్రతిష్ఠ పై నిర్లక్ష్యమేల?

**-కాంగ్రెస్ నేత సొల్లు బాబు**



**చురకలు ప్రతినిధి హుజురాబాద్ జూన్ 6 :** హుజురాబాద్ పట్టణంలో మాజీ ప్రధాని దివంగత ఇందిరా గాంధీ విగ్రహ ప్రతిష్ఠాపన పై నిర్లక్ష్యం తగదని కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు సొల్లు బాబు అన్నారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. గత బి ఆర్ ఎస్ ప్రభుత్వ హయాంలో ఆనాటి పాలకవర్గం రోడ్డు విస్తరణలో భాగంగా స్థానిక పట్టణంలోని అంబేద్కర్ కూడలి వద్ద ఉన్న ఇందిరమ్మ విగ్రహాన్ని తొలగించిందని తెలిపారు. రోడ్డు విస్తరణ తదనంతరం విగ్రహ ఆవిష్కరణకు హామీ ఇచ్చి ఏర్పాటు చేయలేకపోయారని ఆవేదన వ్యక్తం చేశారు.మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ కార్యవర్గం అధికారంలోకి వచ్చిందని..వెంటనే ఇందిరాగాంధీ విగ్రహ పునః ప్రతిష్టకు కాంగ్రెస్ పార్టీ నేతలు, పాలకవర్గం, మునిసిపల్ చైర్మన్, అధికార పార్టీ కౌన్సిలర్లు చొరవ తీసుకోవాలని, వీలైనంత తొందరగా విగ్రహ ప్రతిష్ఠ పూర్తి చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# సాకేత్ చూపు సజీవం..!

- **రోడ్డు ప్రమాదంలో మృతి**
- **దుఃఖంలో కూడా కొడుకు నేత్రాలు దానం**
- **కుటుంబాన్ని ఓదార్చి అభినందించిన 50వ డివిజన్ కార్పోరేటర్ దూళికట్ల సతీష్**



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ జూన్ 6 :** రోడ్డు ప్రమాదంలో అకాల మరణం చెందిన యువకుడి నేత్రదానం ఇద్దరి జీవితాల్లో వెలుగులు నింపనుంది. గోదావరిఖని అశోక్ నగర్‌కు చెందిన జంగ సాకేత్ (17) శనివారం తెల్లవారుజామున జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతిచెందాడు. ఇంటర్ మొదటి సంవత్సరం పూర్తి చేసిన కుమారుడి మృతితో కుటుంబ సభ్యులు విషాదంలో మునిగిపోయారు. పోస్టుమార్టం నిమిత్తం సాకేత్ పార్థివదేహాన్ని జీజీహెచ్ మార్చురీకి తరలించగా, నేత్రదానం వల్ల ఇద్దరికి చూపు ప్రసాదించవచ్చని ఎల్వీ ప్రసాద్ ఐ బ్యాంక్ టెక్నీషియన్ ప్రదీప్ నాయక్ కుటుంబ సభ్యులకు అవగాహన కల్పించారు. దుఃఖంలోనూ సాకేత్ తండ్రి భిక్షపతి కుమారుడి నేత్రాలను దానం చేసేందుకు ముందుకొచ్చారు. అనంతరం సాకేత్ కార్నియాలను సేకరించిన ప్రదీప్ నాయక్ వాటిని హైదరాబాద్‌లోని ఎల్వీ ప్రసాద్ ఐ బ్యాంక్‌కు తరలించారు. సాకేత్ అకాల మరణంపై 50వ డివిజన్ కార్పొరేటర్ దూళికట్ల సతీశ్ నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. విషాద సమయంలోనూ నేత్రదానానికి ముందుకొచ్చిన కుటుంబ సభ్యులను కాంగ్రెస్ పార్టీ నాయకుడు మడిపెల్లి మల్లేష్, సదాశయ ఫౌండేషన్ జాతీయ అధ్యక్షుడు శ్రవణ్‌కుమార్, కార్యదర్శి లింగమూర్తి, ప్రతినిధులు సానా రామకృష్ణారెడ్డి, నూక రమేష్, మారెల్లి రాజిరెడ్డి, లగిశెట్టి చంద్రమౌళి, భీష్మాచారి, కేవీస్ వాసు, వెల్డి కవిత అనంతరాములు, తాడబోయిన రాములు, శశికళ, లయన్స్ క్లబ్ ప్రతినిధులు ఎల్లప్ప, సారయ్య, రాజేంద్ర కుమార్,ముద్దసాని ప్రమోద్‌కుమార్‌రెడ్డి, పి. మల్లికార్జున్, కజాంపురం రాజేందర్‌తో పాటు పలువురు అభినందించారు. సాకేత్ అకాల మృతి పట్ల సంతాపం వ్యక్తం చేసి, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

## అర్ధరాత్రి ఇసుక తరలింపు

**-అనుమతి పత్రాలు లేవని ఇసుక ట్రాక్టర్‌ను పట్టుకున్న పోలీసులు**



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట జూన్ 06 :** రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట మండలం నారాయణపూర్ గ్రామ శివారులో అర్ధరాత్రి అక్రమంగా ఇసుకను తరలిస్తున్నారన్న సమాచారం మేరకు పోలీసులు రాత్రి ఇసుక ట్రాక్టర్ ను పట్టుకున్నట్లు ఎస్ఐ రాహుల్ రెడ్డి తెలిపారు. శీతల నరేష్ చెందిన ట్రాక్టర్ లో డ్రైవర్ అల్లెపు వంశీ అక్రమంగా అర్ధరాత్రి ఇసుకను తరలిస్తుండగా పోలీసులు పట్టుకొని విచారించగా ఎలాంటి అనుమతి పత్రాలు లేకుండానే అర్ధరాత్రి ఇసుక తరలిస్తున్నారని శనివారం వేకువ జామున పట్టుకున్నారు. ఇసుక ట్రాక్టర్ ను పోలీస్ స్టేషన్ కు తరలించి ఓనర్, డ్రైవర్ లపై కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలించినట్లు ఎస్సై రాహుల్ రెడ్డి తెలిపారు. ప్రభుత్వ అనుమతి పత్రాలు లేకుండా ఎవరైనా రాత్రి పూట , దే సమయంలో కానీ అక్రమంగా ఇసుకను తరలించినట్లయితే ట్రాక్టర్ ఓనర్ పై, డ్రైవర్లపై చట్టరీత్యా చర్యలు తీసుకొని కేసులు నమోదు చేస్తామని తెలిపారు ఇప్పటికైనా ప్రభుత్వం అందిస్తున్న టోకెన్ విధానం ద్వారా ఇసుక రవాణా చేయాలని ఎస్సై కోరారు.

# కరీంనగర్‌లో నూతన ట్రాఫిక్ ఔట్ పోస్ట్ బూత్ ప్రారంభం

**-ట్రాఫిక్ సిబ్బందికి కూలింగ్ గ్లాసెస్ పంపిణీ చేసిన సీపీ గౌష్ ఆలం**

**చురకలు ప్రతినిధి కరీంనగర్, జూన్ 06 :** నగరంలో ట్రాఫిక్ క్రమబద్ధీకరణ, ప్రయాణికుల రక్షణే ధ్యేయంగా కరీంనగర్ బస్టాండ్ ఇన్ గేట్ వద్ద శనివారం నాడు నూతన ట్రాఫిక్ ఔట్ పోస్ట్ బూత్‌ను పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం రిబ్బన్ కట్ చేసి ఘనంగా ప్రారంభించారు. ట్రాఫిక్ ఏసీపీ యాదగిరి స్వామి గారి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించబడింది. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ గారు మాట్లాడుతూ... నగరంలో అత్యంత రద్దీగా ఉండే బస్టాండ్ పరిసర ప్రాంతాలలో ట్రాఫిక్ సమస్యలను అదుపు చేయడానికి,



నిరంతరం పర్యవేక్షించడానికి ఈ నూతన ఔట్ పోస్ట్ బూత్ ఎంతగానో దోహదపడుతుందని పేర్కొన్నారు. ప్రయాణికులకు, వాహనదారులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ట్రాఫిక్ సిబ్బంది ఎల్లప్పుడూ అలర్ట్‌గా ఉండాలని సూచించారు.

**సిబ్బంది ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ - కూలింగ్ గ్లాసెస్ పంపిణీ:**

కార్యక్రమంలో భాగంగా, భానుడి భగభగలకు సైతం వెరవకుండా రోడ్లపై నిలబడి విధులు నిర్వహిస్తున్న ట్రాఫిక్ సిబ్బంది సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని వారికి ప్రత్యేక కూలింగ్ గ్లాసెస్ (కళ్ళద్దాలను) సీపీ అందజేశారు. తీవ్రమైన ఎండల నుండి సిబ్బంది తమ కంటి ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి ఇవి ఉపయోగపడతాయని తెలిపారు. విధి నిర్వహణతో పాటు సిబ్బంది ఆరోగ్యం కూడా అంతే ముఖ్యమని ఈ సందర్భంగా సీపీ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ ఏసీపీ యాదగిరి స్వామితో పాటు ట్రాఫిక్ ఇన్స్పెక్టర్లు సంజీవ్, అంజయ్య, సబ్-ఇన్స్పెక్టర్లు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



# టీఎంయూ మంతని డిపో నూతన కమిటీ

**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ జూన్ 6 :**

టి జి ఎస్ ఆర్టీసీ తెలంగాణ మజ్దూర్ యూనియన్ మంథని డిపో నూతన కమిటీని శనివారం ఎందుకున్నారు. ఈ కమిటీలో ముఖ్య సలహాదారులుగా వి ఐలయ్య ఏ డి సి, చైర్మన్ ఏ రమేష్, అధ్యక్షులుగా ఎస్ శేఖర్,వర్కింగ్ ప్రెసిడెంట్గా బి జనార్ధన్,ప్రధాన కార్యదర్శిగా కె కె రెడ్డి,జాయింట్ సెక్రటరీ ఎండి మునీర్,చీఫ్ వైస్ ప్రెసిడెంట్ కె ఆర్



రావు,కోశాధికారిగా బి తిరుపతి .అలాగే గ్యారేజ్ విభాగంలో ప్రధాన కార్యదర్శి జి కృష్ణ,మహిళా విభాగంలో ప్రధాన కార్యదర్శిగా ఎండి ఇంతియాజ్ బేగం,వైస్. ప్రెసిడెంట్ ఏ గోపి,సహాయ కార్యదర్శి గా ఎస్ రాజయ్య తోపాటు 40మంది సభ్యులతో కార్యవర్గాన్ని ఎన్నికొన్నారు. అలాగే కరీంనగర్ విజయం జిల్లా కమిటీలో మంథని డిపోకు చెందిన చీఫ్ వైస్ ప్రెసిడెంట్ గా వి ఐలయ్య, వైస్ ప్రెసిడెంట్ గా సదానందం, అసిస్టెంట్ సెక్రటరీగా ఎస్ సదయ్య, మహిళ అసిస్టెంట్ సెక్రటరీగా వి ఏసుమని ని నుయమితులయ్యారు. అనంతరం డిపో మేనేజర్ వద్ద కొత్తగా ఎన్నికైన సభ్యులకు రీజినల్ కమిటీ సభ్యుల సమక్షంలో పరిచయ కార్యక్రమం ఏర్పాటు చేశారు. నూతన కమిటీని డిఎం అభినందించారు.

### చదివిన చదువు ఒకటైతే

# డ్యూటీ చేసేది విద్యుత్ ఏఈ

**-ఏఈల సర్టిఫికెట్ల వెరిఫికేషన్ లో పడిన ఎన్ పి డి సి ఎల్ అధికారులు**

**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట జూన్ 06 :** చదివిన చదువు ఒకటైతే డ్యూటీ చేసేది మరొకటి విద్యుత్ ఎఈ కావడంతో విద్యుత్ భవన్‌లో గత శు క్రవారం ఎన్పీడీసీఎల్ మీటింగ్ లో అధికారులకు భారతీయ కిసాన్ సంఘ్ ప్రతినిధులు తమ దృష్టికి వచ్చిన విషయాన్ని ఫిర్యాదు చేశారు. సిరిసిల్ల సెస్ పరిధిలో ఉన్నప్పుడు చైర్మన్ పాలకవర్గం సభ్యులు గతంలో విద్యుత్ఏఈ పోస్టుల విషయంలో సబ్జెక్టుకు సంబంధం లేని వ్యక్తులను వారి వద్ద పెద్ద మొత్తంలో లక్షలు తీసుకొని పోస్టింగులు ఇచ్చారనే ఆరోపణలు కూడా అప్పట్లో ప్రచారం కూడా జరిగింది. చదువుకు సంబంధం లేకుండా ఏఈ పోస్టింగ్ చేస్తున్న వ్యక్తుల పేర్లతో ఎన్‌పిడిసిఎల్ అధికారులకు ఫిర్యాదులు అందాయి దీంతో



ఎంపీడీసీఎల్ సిఎండి వరుణ్ రెడ్డి ప్రస్తుతం సెస్ సంస్థలో ఏళ్లుగా డ్యూటీలు చేస్తున్న వారి సర్టిఫికెట్లను వెరిఫికేషన్ చేయాలనే ఆలోచనలో పడ్డట్టు తెలుస్తుంది. చదివిన చదువు ఒకటైతే ఏఈగా డ్యూటీ చేస్తున్నట్లు తేలితే వారు పని చేస్తు ఉన్న కాలం నుండి మొత్తం వేతనాలను రికవరీ చేయాలని ప్రభుత్వ ఖజానాలో జమ చేయాలని వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని ఎన్ పిడిసి ఎల్ అధికారులు భావిస్తున్నారు.

### కె.వి.కె ఆధ్వర్యంలో

# కేత్ బచావో అభియాన్‌పై అవగాహన



**చురకలు ప్రతినిధి, మంచిర్యాల, జూన్ 6 :** బెల్లంపల్లి మండలం పెద్దబూద గ్రామంలో బెల్లంపల్లి కృషి విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో కేత్ బచావో అభియాన్ కార్యక్రమం పై వ్యవసాయ శాస్త్రవేత్తలు రైతులకు అవగాహన కల్పించారు. స్థానిక సర్పంచ్ దాడి నగేష్, ఉప సర్పంచ్ బత్తపురి అనసూయ ల ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ అవగాహన సదస్సులో కెవికె హార్టికల్చర్ శాస్త్రవేత్త ఉల్లంగుల స్రవంతి మాట్లాడుతూ పంట ఉత్పాదకతను పెంచడానికి, నేల సారాన్ని కాపాడుకోవడానికి, పెట్టుబడి ఖర్చులను తగ్గించుకోవడానికి, వివేకవంతమైన ఎరువుల వాడకం యొక్క ప్రాముఖ్యతను ప్రతి రైతు తెలుసుకోవాలని సూచించారు. మట్టి పరీక్ష ఆధారిత ఎరువుల వాడకం, సమగ్ర పోషక యాజమాన్యం, సేంద్రియ, రసాయన పోషక వనరుల సమర్థవంతమైన వినియోగం ద్వారా స్థిరమైన వ్యవసాయ ఉత్పత్తిని సాధించవచ్చని సూచించారు. అధిక ఎరువుల వాడటం వల్ల నేల ఆరోగ్యం, పర్యావరణం పై కలిగే దుష్ప్రభావాలను వివరించారు. ఈ కార్యక్రమంలో తాళ్ల గురిజాల ఎస్సై బండి రామకృష్ణ, బెల్లంపల్లి వ్యవసాయ అధికారి సుద్దాల ప్రేమ్ కుమార్ ,వార్డు సభ్యులు అర్ర రాజేశం, బి. సంపత్, కేక సుధాకర్, అండవారి కార్తీక్, దుర్గ రాజేశ్వరి, బోగారపు శ్యాం, దొంత మల్ల వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# నేషనల్ మీన్స్ మెరిట్ స్కాలర్షిప్‌కు ఎంపిక

**-విద్యార్థిని అభినందించిన సర్పంచ్ ఉప సర్పంచ్ ప్రధానోపాధ్యాయులు అమ్మ ఆదర్శ పాఠశాలవిద్యా కమిటీ**



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట జూన్ 06 :** ఎల్లారెడ్డిపేట ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న పసునూరి దివ్యజ్యోతి నేషనల్ మీన్స్ మెరిట్ స్కాలర్షిప్‌కు (ఎన్.ఎం.ఎం.ఎస్) ఎంపికయింది. శుక్రవారం ప్రకటించిన ఫలితాల్లో ఈ విద్యార్థినికి ప్రతి సంవత్సరం 12000 రూపాయల స్కాలర్షిప్ నగదు బహుమతి ప్రభుత్వం నుండి పొందుతుంది. ఈ విద్యార్థినిని స్థానిక గ్రామ సర్పంచ్ ఎనగందుల నర్సింలు ఉపసర్పంచ్ బందారపు బాల్ రెడ్డి, ప్రధానోపాధ్యాయులు మనోహరచార్యులు అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ గెంటి లత పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థినిని అభినందించారు.

# రాచర్ల గొల్లపల్లి గీతా మందిరంలో ప్రవచనాలు



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డి పేట జూన్ 06 :** ఎల్లారెడ్డిపేట మండలం రాచర్ల గొల్లపల్లిలోని గీతా మందిరంలో జూన్ 8వ తేదీన సోమవారం నుండి 11 జూన్ గురువారం వరకు గీతా మందిరంలో శృంగేరి జగద్గురువుల అనుగ్రహముతో ప్రతిరోజు సాయంత్రం 6:00గంటల నుండి ప్రవచన కార్యక్రమం శ్రీ పాంచ జన్య మంటపములో జరపనున్నారు. 8..9.. సోమ మంగళవారం సాయంత్రం 6 గంటల నుండి 8 గంటల వరకు బ్రహ్మ శ్రీ రాచర్ల రఘురామ శర్మ జపయోగ సాధన విషయంపై ప్రవచనము ఉండును 10:00 జూన్ రోజున సాయంత్రం 6గంటలకు బ్రహ్మశ్రీ మణికంఠ సోమయాజిచే శివ మానస పూజ అను విషయంపై ప్రసంగం 11 జూన్ గురువారం సాయంత్రం 6 గంటల నుండి బ్రహ్మశ్రీ గౌరీభట్ల సోమనాథ శర్మ గారిచే భజగోవిందం స్తోత్రము పై ప్రవచనం కలదు. 10.11.. తేదీలలో భక్తులందరికీ సాయంత్రం భోజనములు గీతా మందిరంలోని ఏర్పాటు చేయబడినది కావున పురాణ శ్రవణమునకు వచ్చిన భక్తులకు రాత్రి భోజనములు మందిరంలోనే ఏర్పాటు చేయబడినవి భక్తులు ఈ అవకాశాన్ని సద్వినియోగిం చేసుకొని అధిక సంఖ్యలో పాల్గొనాలని ఆయన కోరారు.

# తంగళ్లపల్లి సెంటర్లో కోనుగోళ్లు పూర్తి

**-రైతులకు అండగా స్థానిక నాయకులు**




**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట జూన్ 06 :** తంగళ్ళపల్లి మండల కేంద్రంలో పిఎసిఎస్ ఆధ్వర్యంలో తంగళ్ళపల్లి సెంటర్లోని వరి ధాన్యాన్ని పిఎసిఎస్ ద్వారా కొనుగోలు పూర్తి చేసి రైసుమిల్లులకు తరలించడం జరిగింది . సుమారు 15 వేల కింటాలకు పైచిలుకు ధాన్యాన్ని ప్రభుత్వం ద్వారా కొనుగోలు చేసి,కేటాయించబడిన లారీల ద్వారా మరియు స్థానిక సర్పంచ్ మోర లక్ష్మీరాజశీ గారూ, మార్కెట్ కమిటీ వైస్ నేరల్ల నరసింగం గౌడ్ గారి చొరవ తో స్థానికంగా ఉన్నటువంటి ట్రాక్టర్ యజమానులతో మాట్లాడి ట్రాన్స్పోర్ట్ లో ఇబ్బందులు రాకుండా రైతులకు అండగా నిలబడి రవానకు సహకరించారు, సకాలం లో దాన్యాన్ని మిల్లులకు చేర్చడం జరిగిశీది. రైతులందరు నాయకులకు ధన్యవాదములు తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో పాక్స్ చైర్మన్ బండి దేవదాస్ గౌడ్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ప్రవీణ్ టోని,స్థానిక సర్పంచ్ మోరల్ లక్ష్మీరాజం గారు, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నేరాల నరసింహన్ గౌడ్ పిఎసిఎస్ వైస్ చైర్మన్ రమణారెడ్డి ఉప సర్పంచ్ శ్రీకాంత్ రెడ్డి, నాయకులు గంగ హనుమాన్లు ఆసాని జనార్దన్ రెడ్డి విజయ్ రైతులు మరియు పిఎసిఎస్ సిబ్బంది నరేష్ సెంటర్ ఇంచార్జ్ రమేష్ శ్రీకాంత్ ప్రవీణ్ హమాలీ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లకు ఫెన్సింగ్ ఏర్పాటు చేయాలి

## -ఎన్‌పీడీసీఎల్‌కు ఎంఐఎంనేతల వినతి



**చురకలు ప్రతినిధి,కరీంనగర్, జూన్ 6 :** తెలంగాణ స్టేట్ నార్తర్న్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ లిమిటెడ్ (ఎన్‌పీడీసీఎల్) వినియోగదారుల ఫిర్యాదుల పరిష్కార వేదిక-1 ప్రత్యేక అధికారి, రిటైర్డ్ జడ్జి ఎస్.వి. వేణుగోపాలాచారి ఆధ్వర్యంలో కరీంనగర్ టవర్ సర్కిల్ సబ్‌స్టేషన్‌లో నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల స్వీకరణ కార్యక్రమంలో AIMIM కరీంనగర్ టౌన్ అధ్యక్షులు సయ్యద్ గులాం అహ్మద్ హుస్సేన్‌సాబ్ ఆదేశాల మేరకు ఎంఐఎం టౌన్ ఎగ్జిక్యూటివ్ సభ్యుడు అన్నెమల్ల సురేష్ వినతిపత్రం సమర్పించారు.నగరంలోని అన్ని విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లకు భద్రతా పరమైన రక్షణ ఫెన్సింగ్ ఏర్పాటు చేయాలని ఆయన కోరారు. ఫెన్సింగ్‌పై సంబంధిత శాఖ ఉద్యోగి పేరు, హోదా, ప్రభుత్వ మొబైల్ నంబర్‌తో కూడిన సమాచార బోర్డులను ఏర్పాటు చేయాలని సూచించారు. దీనివల్ల విద్యుత్ సంబంధిత సమస్యలను ప్రజలు నేరుగా సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లేందుకు అవకాశం ఉంటుందని తెలిపారు.అదేవిధంగా ప్రజల సౌకర్యార్థం ప్రత్యేక ఎన్‌పీడీసీఎల్ మొబైల్ యాప్‌ను అభివృద్ధి చేయాలని విజ్ఞప్తి చేశారు. ఆ యాప్ ద్వారా విద్యుత్ ఫిర్యాదులు నమోదు చేయడం, ఫిర్యాదుల స్థితిని తెలుసుకోవడం, ట్రాన్స్‌ఫార్మర్లు, విద్యుత్ స్తంభాలు, తెగిపోయిన వైర్లు, ఇతర ప్రమాదకర పరిస్థితుల ఫోటోలను అప్లోడ్ చేసి ఫిర్యాదు చేసే సదుపాయం కల్పించాలని కోరారు.ప్రజల భద్రత, పారదర్శకత, బాధ్యతాయుత సేవల కోసం ఈ సూచనలను అమలు చేయాలని ఆయన ఎన్‌పీడీసీఎల్ అధికారులను కోరారు. ఈకార్యక్రమంలో ఎంఐఎంనాయకులు షకీలోద్దీన్ పాల్గొన్నారు.

### ప్రభుత్వ జూనియర్ కళాశాలలో

# ఉచిత మెరుగైన విద్య సద్వినియోగం చేసుకోవాలి





**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట జూన్ 06 :** ఎల్లారెడ్డిపేట ప్రభుత్వ జూనియర్ కళాశాలలో  పదవతరగతి పూర్తి చేసిన విద్యార్థులను తల్లిదండ్రులు కళాశాలలో చేర్పించాలని, ప్రభుత్వం ఉచిత మెరుగైన విద్యను అందిస్తుందని సద్వినియోగం చేసుకోవాలని ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ ఎస్. పద్మావతి గారు తెలిపారు.జూన్ 06 న ఎల్లారెడ్డిపేట ప్రభుత్వ జూనియర్ కళా శాల ప్రిన్సిపాల్ ఎస్. పద్మావతి గారు మాట్లాడుతూ కళాశాలలో విశాలమైన తరగతి గదులున్నాయనీ, ఆర్.ఒ మినరల్ వాటర్  సౌకర్యం కలదనీ, అనుభవజ్ఞులైన అధ్యాపకులు  బోధన చేస్తున్నారనీ,ఉచిత పుస్తకాలు పంపిణీతో డిజిటల్ బోర్డులద్వారా సి.సి పర్యవేక్షణ లో,ఆధునాతన సైన్స్ పరికరాలతో మెరుగైన విద్య అందిస్తున్నామనీ, వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధవహిస్తామనీ, ఎస్సీ,ఎస్టీ, బి.సి, ఈ.బి.సి, మైనారిటీ స్కాలర్షిప్ సౌకర్యం కలదనీ, విశాలమైన క్రీడా ప్రాంగణం కలదనీ, జాతీయ స్థాయిలో ప్రముఖ కోచింగ్ సంస్థలైన ఖాన్ అకాడమీ, ఫిజిక్స్ వాలా(జె.ఇ.ఇ) మొదలగు పోటీ పరీక్షలకు ప్రత్యేక తరగతులు నిర్వ హించబడుతున్నాయనీ, హాజరుకై ముఖ గుర్తింపు (ఎఫ్.ఆర్.ఎస్) ఉంటుందనీ ఎన్.ఎస్.ఎస్ ,సాంస్కృతిక కార్యక్రమాల తో పాటు యోగా,మెడిటేషన్, టెలీ మానస్,ఆంటీ డ్రగ్,ఒత్తిడి తగ్గించడానికి కార్యక్రమాలు నిర్వహించబడుతున్నా యనీ, పేరెంట్స్ టీచర్స్ మీటింగ్స్ నిర్వహించబడు తాయనీ, ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చదివిన వారికి బిటెక్, ఫార్మసీలలో ఉచితవిద్య అందించ బడుతుందనీ కళాశాలలో విద్యార్థులు చేరాలని సద్వినియోగం చేసుకోవాలనీ తెలిపారు. గతవారం నుండి అధ్యాపకులు  కరపత్రాలు పంచుతూ కళాశాలలో చేరాలని ఇంటింటి ప్రచారం చేస్తున్నారన్నారు. ఈరోజు వెంకటాపురం, సింగారం, దుమాల, బొప్పాపురం, సముద్రలింగాపురం గ్రామాల్లో ప్రచారం చేశారని తెలిపారు.అధ్యాపకులు క్యాతం సత్యనారాయణ, వాసరవేణి పర్శరాములు, మాదాసు చంద్రమౌళి, చెరుకు భూమక్క, బుట్ట కవిత ,నీరటి విష్ణు ప్రసాద్, జ్యాతోతు శ్రీనివాస్, గజ్జెల గంగాధర్, అనుముల రవిచంద్ర, వెల్దండి సౌమ్య, అగోలం గౌతమీ , బోధనేతర సిబ్బంది కనిమేని దేవేందర్, షాహినా సుల్తానా తదితరులు పాల్గొన్నారు.

# అక్కడ కళకళ.. ఇక్కడ వెలవెల..

## -నేషనల్ హైవే పై మొక్కల పెంపకాన్ని పట్టించుకోని అధికారులు, నిర్మాణ సంస్థ





**(కోరెం సుధాకర్ రెడ్డి చురకలు ప్రతినిధి హుజురాబాద్)**

వరంగల్ - జగిత్యాల నేషనల్ హైవే నిర్మాణం దాదాపు పూర్తికావస్తోంది. నిజానికి ఏడాది క్రితమే ఈ రోడ్డు నిర్మాణం పూర్తి కావాల్సి ఉంది. కానీ రోడ్డు నిర్మాణ కాంట్రాక్టు దక్కించుకున్న సంస్థ నిర్లక్ష్యంతో పాటు.. కోర్టు కేసులు తదితర సాంకేతిక అంశాలతో రోడ్డు నిర్మాణంలో తీవ్రమైన జాప్యం జరిగింది.ఈ రోడ్డు నిర్మాణం కోసం వేల సంఖ్యలో పెద్దపెద్ద వృక్షాలను అధికారులు తొలగించారు. అయితే నిబంధనల ప్రకారం సంబంధిత కాంట్రాక్టర్ కొత్త మొక్కలను నాటాల్సి ఉంది. ప్రభుత్వ నిబంధనల ప్రకారం 1:3 ప్రాతిపదికన మొక్కలను నాటాలని పలువురు చెబుతున్నారు. అయితే ఈ విషయాన్ని అటు అధికారులు గానీ ఇటు కాంట్రాక్ట్ కంపెనీ  నిర్లక్ష్యం చేస్తోందనే విమర్శలు వినిపిస్తున్నాయి. రోడ్డు నిర్మాణం కారణంగా పర్యావరణం పెద్ద ఎత్తున దెబ్బతిన్నది. దుమ్ము ధూళితో ఇటు ప్రజలు, పట్టణవాసులు అటు రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. పలుచోట్ల నిర్మాణం పూర్తికావలసి ఉంది. శంకరపట్నం మండలం కొత్తగట్టు వద్ద శ్రీ మత్స్య గిరింద్ర స్వామి దేవస్థానం ఎదురుగా టోల్ గేట్ ను ఏర్పాటు చేశారు. అయితే టోల్ గేట్ అక్కడే కార్యాలయం ఏర్పాటు చేసుకుంది. ఈ కార్యాలయాన్ని సుందరంగా పచ్చని మొక్కలతో అధికారులు నింపేశారు. కానీ పక్కనే రెండు మూడు ఎకరాల్లో హైవే కోసం పెంచుతున్న మొక్కలకు మాత్రం నీళ్లు పట్టకపోవడంతో అవి ఎండిపోతున్నాయి. నిజానికి హైవేపై మొక్కల పెంపకాన్ని అధికార యంత్రాంగం కూడా ఎప్పటికప్పుడు పర్యవేక్షించాల్సి ఉంది. ఈ విషయాన్ని అటు హైవే కంపెనీ గాని ఇటు అధికారులు గానీ పట్టించుకోవడం లేదని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఇప్పటికైనా హైవే పనులు చేస్తున్న కాంట్రాక్టు సంస్థ స్పందించి హైవే పొడుగునా మొక్కల పెంపకాన్ని వేగవంతం చేయాలని, వర్షాకాలం ప్రారంభమైనందున మొక్కలు పెరిగే సమయం అయినందున దీనిపై దృష్టి సారించాలని పర్యావరణాన్ని పరిరక్షించాలని ప్రజలు రైతులు కోరుతున్నారు.

## సురభి శ్రీధర్‌కు ఉత్తమ జర్నలిస్ట్ అవార్డ్



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ జూన్ 6 :** గత 15 సంవత్సరాలకు పత్రిక రంగంలో రాణిస్తూ తనదైన శైలిలో వార్తలు రాస్తూ ప్రజల ఇబ్బందులను వార్తల రూపంలో సంబంధిత అధికారులకు తెలియజేస్తూ ప్రజలు సమస్యలు పరిష్కరించడంలో ముందుంటూ ప్రజలకు, ప్రభుత్వానికి వారధిగా నిలుస్తున్న వ్యక్తి సురభి శ్రీధర్ జ్యోతి జాతీయ దినపత్రిక ప్రారంభం దశ నుండి నేటి వరకు పాత్రికేయుడుగా కొనసాగుతున్న సురభి  శ్రీధర్ ను పత్రిక ఎడిటర్ నాంపల్లి శ్రీనివాస్ ఉత్తమ పాత్రికేయుడుగా నామినేట్ జరిగింది. జాతీయ తెలుగు సరస్వత పరిషత్ ఆధ్వర్యంలో శుక్రవారం శ్రీకాళహస్తిలోని.గంగా సదాన్‌లో ఉత్తమ పాత్రికేయ పురస్కారం.( బెస్ట్ జర్నలిస్ట్ అవార్డు)ను, మైనార్టీ వ్యవహారాలు, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ సలహాదారులు మహమ్మద్ అహ్మద్ షరీఫ్, శ్రీకాళహస్తి దేవస్థానం చైర్మన్ కొంటె సాయి,జ్యోతి జాతీయ దినపత్రిక ఎడిటర్ నాంపల్లి శ్రీనివాస్, జాతీయ తెలుగు సరస్వతి పరిషత్ కార్యనిర్వాక అధ్యక్షులు కేశి రాజు రాంప్రసాద్‌తో పాటు ఆలయ వేద పండితుల చేతుల మీదుగా తీసుకోవడం జరిగింది.తనకు బెస్ట్ అవార్డు కు నామినేట్ చేసిన పత్రిక ఎడిటర్ నాంపల్లి శ్రీనివాస్‌కు,జాతీయ తెలుగు సరస్వత పరిషత్ కార్యనిర్వాక అధ్యక్షులు కేశి రాజు రాంప్రసాద్ కు కృతజ్ఞతలు తెలుపుకుంటున్నాను అని సురభి శ్రీధర్ తెలిపారు.

## 9న టీయూడబ్ల్యూజే (ఐజేయూ)జిల్లా జర్నలిస్టుల మహాసభ




**చురకలు ప్రతినిధి, భూపాలపల్లి జూన్ 06 :** జర్నలిస్టుల సంక్షేమం, వృత్తి భద్రత, హక్కుల పరిరక్షణే ధ్యేయంగా తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ (టీయూడబ్ల్యూజే-ఐజేయూ) జయశంకర్ భూపాలపల్లి జిల్లా శాఖ ఆధ్వర్యంలో ఈ నెల 9న (మంగళవారం రోజు) ఉదయం 10 గంటలకు కాళేశ్వరంలో జిల్లా స్థాయి జర్నలిస్టుల మహాసభ నిర్వహించనున్నారు. ఈ మేరకు జిల్లా అధ్యక్షుడు క్యాతం సతీష్ కుమార్, ప్రధాన కార్యదర్శి సామంతుల శ్యామ్, రాష్ట్ర హెల్త్ కమిటీ మెంబర్ సామల శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలిపారు.ఈ మహాసభకు ముఖ్య అతిథులుగా సంఘ రాష్ట్ర ఉపాధ్యక్షులు గాడిపెల్లి మధు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వేణుమాధవ్, కంకనాల సంతోష్ హాజరుకానున్నారు.సమావేశం ప్రధాన అజెండా:జర్నలిస్టుల అక్రిడిటేషన్లు, హెల్త్ కార్డులు, ఇళ్ల స్థలాల కేటాయింపు.పెన్షన్, బీమా సదుపాయాలు, సంక్షేమ పథకాల అమలు.డిజిటల్ మీడియా యుగంలో ఎదురవుతున్న సవాళ్లు, జర్నలిస్టుల బాధ్యతలు.సమస్యల పరిష్కారానికి ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లాల్సిన అంశాలపై తీర్మానాలు, భవిష్యత్ కార్యాచరణ.సంఘ బలోపేతం, సభ్యత్వ నమోదు, యువ జర్నలిస్టులకు ప్రోత్సాహం.జర్నలిస్టుల హక్కుల సాధనలో కీలక మైలురాయిగా నిలవనున్న ఈ మహాసభకు జిల్లాలోని పాత్రికేయులందరూ పెద్ద సంఖ్యలో హాజరై, సమిష్టి పోరాట కార్యాచరణను విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు.

## మహిళల భద్రత,ఫైబర్ నేరాలపై అవగాహన



**చురకలు ప్రతినిధి, మంచిర్యాల, జూన్ 6 :** మహిళల భద్రత, సైబర్ నేరాలు, గంజాయి వినియోగం వల్ల కలిగే నష్టాలు, రోడ్డు భద్రత అంశాలపై శనివారం బెల్లంపల్లి పట్టణంలోని అంబేద్కర్ రడగంబాల బస్తీలో నిర్వహించిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో పోలీసులు ప్రజలకు అవగాహన కల్పించారు. జిల్లా అదనపు కలెక్టర్ చంద్రయ్య,బెల్లంపల్లి రూరల్ సీఐ హనూక్, టూ టౌన్ ఎస్సై చిలుముల కిరణ్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ సమావేశంలో ప్రజలకు మహిళల భద్రతకు సంబంధించిన చట్టాలను వివరించారు. గంజాయి వాడకం వల్ల సమాజానికి జరిగే నష్టాన్ని వివరించారు. రోడ్డు ప్రమాదాల నివారణ కోసం ట్రాఫిక్ నిబంధన లను ప్రతి ఒక్కరూ పాటించాలని సూచించారు.

# జల సంరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

**-జిల్లా అదనపు కలెక్టర్ చంద్రయ్య**

**చురకలు ప్రతినిధి, మంచిర్యాల, జూన్ 6 :** జల సంరక్షణకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని మంచిర్యాల జిల్లా అదనపు కలెక్టర్ చంద్రయ్య సూచించారు. బెల్లంపల్లి మండలంలోని పెరిక పల్లి గ్రామంలో శనివారం నిర్వహించిన ప్రత్యేక గ్రామ సభకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరై పలు సూచనలు చేశారు. వర్షాకాలం కోసం ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని కోరారు. ప్రజలకు సురక్షిత త్రాగునీరు అందించేలా చర్యలు తీసుకోవాలన్నారు. మొక్కల పెంపకం, వనమహోత్సవం, ఓటర్ల జాబితా పై దృష్టి సారించాలని స్థానిక అధికారులకు సూచించారు. అనంతరం గ్రామసభలో సిసి డ్రైన్ నిర్మాణం, అంగన్వాడి పాఠశాల నిర్మాణానికి భూ కేటాయింపు, చెరువు తూముల మరమ్మతులు, ప్రమాదకరంగా ఉన్న విద్యుత్ వైర్లు, స్తంభాల మార్పుపై తీర్మానాలు చేశారు. ప్రత్యేక అధికారి వేదాల శ్రీనివాస్ మాట్లాడుతూ నీటిని వృధా చేయవద్దని సూచించారు. ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించాలని, రోడ్డు నిబంధనలను పాటించాలని సూచించారు. సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని, ఎక్కడైనా డబ్బులు చోరీకి గురైతే వెంటనే 1930 నెంబర్ కు కాల్ చేసి వివరాలు తెలపాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏడిఏ రాజ నరేందర్, ఏ ఈ ఓ గౌసియా బేగం, పంచాయతీ కార్యదర్శి స్నిగ్ధ, ఏఎన్ఎం చంద్రకళ, అంగన్వాడీ టీచర్లు శ్రీలక్ష్మి, స్వరూప, ఆశా వర్కర్ సువర్ణ, పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# కన్నాల ఎర్రగుంట చెరువులో దర్జాగా మట్టి తరలింపు

**-అక్రమాలపై స్పందించని రెవెన్యూ, ఇరిగేషన్ అధికారులు**

**-10 రోజులుగా యదేచ్ఛగా సాగుతున్న మట్టి దందా**



**చురకలు ప్రతినిధి, మంచిర్యాల, జూన్ 6 :** మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి మండలం కన్నాల గ్రామపంచాయతీ పరిధిలో గల ఎర్రగుంట చెరువు మరమ్మత్తు పనుల్లో అవకతవకాలు చోటు చేసుకుంటున్నాయి.ఎర్రగుంట చెరువులోతు పెంచడం కోసం ప్రభుత్వం నుండి ఇరిగేషన్‌శాఖకు రూ 20లక్షల నిధులు మంజూరయ్యాయి. ఈ నేపథ్యంలో గత పది రోజుల నుండి ఎర్రగుంట చెరువు మరమ్మత్తు పనులు జరుగుతున్నాయి. ఎర్రగుంట చెరువు లోతు పెంచి తీసిన మట్టితో కట్టను బలోపేతం చేయాల్సి ఉన్నప్పటికీ అక్కడ పనులను చేపట్టే కాంట్రాక్టర్ మాత్రం నిబంధనలను బేకాతరు చేస్తున్నారని మత్స్యకారులు,రైతులు మండిపడు తున్నారు.చెరువులో మట్టిని తవ్వి లారీలు, ట్రాక్టర్లను ప్రైవేటు వెంచర్లకు తరలిస్తున్నారని వారు ఆరోపిస్తున్నారు. వాస్తవానికి ఎర్రగుంట చెరువు వద్ద జరుగుతున్నది కూడా ఇదే. ఇరిగేషన్ అధికారులు దగ్గరుండి మరి చెరువు మట్టిని వెంచర్లకు అక్రమంగా తరలిస్తున్నారు.రూ 20లక్షల నిధులతో నాణ్యతగా చేపట్టాల్సిన ఈ పనులపై సంబంధిత ఉన్నతాధికారులు ఏ మాత్రం దృష్టి పెట్టడం లేదు. స్థానిక రైతులు, కొంతమంది ప్రజా ప్రతినిధులు అనేకసార్లు ఎర్రగుంట చెరువు మరమ్మత్తు పనులు చేపట్టాలని జిల్లా కలెక్టర్ తో పాటు, ఇరిగేషన్ అధికారులకు మొరపెట్టుకోవడంతో ప్రభుత్వం చెరువు అభివృద్ధి కోసం రూ 20 లక్షలు మంజూరు చేసింది. తమ ఆశలు ఫలించాలని ఆనంద పడుతున్న రైతాంగానికి ఇరిగేషన్ అధికారుల తీరు కన్నీరు పెట్టిస్తోంది.పనులు ప్రారంభమైన మొదటి రోజు నుండి చెరువు మట్టిని కట్టకు పోయకుండా లారీలతో బహిరంగంగా వెంచర్లకు తరలిస్తూ సొమ్ము చేసుకుంటూ ఉండడం వివాదాస్పదంగా మారింది. ఇప్పటికే అనేకసార్లు కన్నాల, లక్ష్మీపూర్ గ్రామాలకు చెందిన మత్స్యకారులు, రైతులు చెరువు కట్ట వద్ద జరుగుతున్న పనులపై తీవ్ర అసహనం వ్యక్తం చేస్తూ అక్కడి అక్రమాలను సోషల్ మీడియా వేదిక ద్వారా జిల్లా అధికార యంత్రాంగానికి నివేదించారు. అయినప్పటికీ పనులు చేపడుతున్న కాంట్రాక్టర్, ఇరిగేషన్ అధికారులు జంకు లేకుండా చెరువు మట్టిని పెద్ద ఎత్తున తరలిస్తూ సొమ్ము చేసుకుంటూనే ఉన్నారు. సంబంధిత జిల్లా కలెక్టర్, ఇరిగేషన్ ఎస్ ఇ, డి .ఈ స్థాయి అధికారులు ఎర్రగుంట చెరువు పనుల్లో జరుగుతున్న అక్రమాలపై దృష్టి సారించి తమకు న్యాయం చేయాలని స్థానిక మత్స్యకారులు, రైతులు వేడుకుంటున్నారు.

# గంజాయి నిర్మూలనకు ప్రతి ఒక్కరు సహకరించాలి

**-బెల్లంపల్లి ఏసిపి కిరణ్ కుమార్**

**చురకలు ప్రతినిధి, మంచిర్యాల, జూన్ 6 :** గంజాయి నిర్మూలనకు ప్రతి ఒక్కరూ సహకరించాలని బెల్లంపల్లి ఏసీపి కిరణ్ కుమార్ కోరారు. శనివారం బెల్లంపల్లి పట్టణంలోని పోస్ట్ ఆఫీస్ బస్తీలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా ఏర్పాటుచేసిన అవగాహన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. గంజాయి యువత భవిష్యత్తుపై, ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపుతుందన్నారు.మాదకద్రవ్యాలకు యువత దూరంగా ఉండి వారి భవిష్యత్తును తీర్చిదిద్దుకోవాలన్నారు. ప్రస్తుతం జరుగుతున్న సైబర్ నేరాల పై అవగాహన కలిగి ఉండాలని కోరారు. ఆన్లైన్ మోసాలు,ఓటిపి,ఫేక్ ఇన్వెస్ట్మెంట్ స్కీములు పై జాగ్రత్తగా ఉండాలని సూచించారు. అనుమానాస్పద కాల్స్,మెసేజ్‌లు, లింకులకు స్పందించకుండా ఉండాలని సూచించారు.పట్టణ వన్ టౌన్ సిఐ శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు చట్టాన్ని గౌరవించాలని బస్తీలో శాంతి భద్రతల పరిరక్షణకు పోలీసులకు సహకరించాలని కోరారు. అనుమానాస్పద వ్యక్తులు, కార్యకలాపాలు తెలిస్తే వెంటనే డయల్ 100కు, పోలీస్ స్టేషన్కు సమాచారం ఇవ్వాలని కోరారు. యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండి చదువు, ఉపాధి, క్రీడలపై దృష్టి పెట్టాలని, నిఘా పెట్టాలని సూచించారు. మైనర్లు వాహనాలు నడపవద్దని, పని సరిగా హెల్మెట్ ధరించాలని, సేవించి వాహనాలు నడపవద్దని హెచ్చరించారు. మహిళలు, చిన్నారులు ఎలాంటి వేధింపులు ఎదురైనా నిర్భయంగా పోలీసులను సంప్రదించాలని, షీ టీం సహాయం పొందాలని కోరారు. మాదకద్రవ్యాల సమాచారం తెలిస్తే పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ వేణుగోపాల్, హెడ్ కానిస్టేబుల్ స్వప్న, కానిస్టేబుల్ జి .గణేష్, వార్డు కౌన్సిలర్ పున్నం చంద్రు, మునిసిపల్ సిబ్బంది, స్థానిక ప్రజలు, మహిళలు పాల్గొన్నారు.






## జిల్లా కలెక్టర్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన నూతన ఆర్డీవో షర్మిల



**చురకలు ప్రతినిధి కరీంనగర్ జూన్ 6 :** కరీంనగర్ రెవెన్యూ డివిజనల్ అధికారి (ఆర్డీవో)గా బాధ్యతలు స్వీకరించిన షర్మిల శనివారం జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రాను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా షర్మిల జిల్లా కలెక్టర్‌కు పూల మొక్కను అందజేసి శు భాకాంక్షలు తెలిపారు. అనంతరం జిల్లా పరిపాలన, రెవెన్యూ శాఖకు సంబంధించిన పలు అంశాలపై కలెక్టర్‌తో చర్చించారు. కాగా, షర్మిల శనివారం కరీంనగర్ ఆర్డీవోగా అధికారికంగా బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆమెకు జిల్లా అధికారులు, సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు.

## ఆపదలో కుటుంబానికి అండగ నిలిచిన గంగపుత్ర సంఘం



**చురకలు ప్రతినిధి,మంథని, జూన్ 6 :** కుటుంబానికి పెద్దన్నల ఆపదలో గంగపుత్ర సంఘం అండగా నిలిచింది. మంథని మండలం బెస్తపల్లి గ్రామానికి చెందిన బోరే సంపత్ ముంబైలో జరిగిన రైలు ప్రమాదంలో గత ఏడాది నవంబర్ 13న మృతి చెందారు. మృతుడి కుటుంబ పరిస్థితులు తెలుసుకొని బెస్తపల్లి, గట్టుప్పుర్, కామరాజు నగర్, ముంబై గంగపుత్ర ఐక్యత సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో వివిధ గంగపుత్ర సంఘాల ద్వారా గంగపుత్ర సంఘం నాయకులు, తెలుగు యూత్ సేవా సంఘం సభ్యులు తోకల మల్లేష్, తెలుగు యూత్ సేవా సంఘం ముంబై నాయకులు దాసరి రాజు ఆధ్వర్యంలో విరాళాలు సేకరించారు. విరాళాల రూపంలో వచ్చిన రూ. 1, 33, 530 నగదులో 1,27, 375 రూపాయలను మృతుడు సంపత్ ముగ్గురు పిల్లలకు ఎల్ఐసి లో 20 సంవత్సరాలు ఫిక్స్ డిపాజి చేశారు. మిగిలిన రూ.6,155 లను సంపత్ భార్య స్వరూపకు అందజేశారు. ఆపదలో అండగ నిలిచిన గంగపుత్ర సంఘం నాయకులకు, సహకరించిన తోకల మల్లేష్, దాసరి రాజు లకు కుటుంబ సభ్యులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బెస్తపల్లి సర్పంచ్, గంగపుత్ర సంఘం నాయకులు, దుబ్బపల్లి గ్రామస్తులు, ముంబై గంగపుత్ర ఐక్యత సంక్షేమం సంఘం సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వార్షిక సభ



**చురకలు విలేఖరి,తిమ్మాపూర్ జూన్ 06 :** తిమ్మాపూర్ గ్రామంలో శనివారం నిర్వహించిన ఉజ్వల పురుషుల పొదుపు సంఘము 29 వ వార్షిక మహాసభ సభ్యులందరి సమక్షంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ ఆర్థిక సంవత్సరంలో జరిగిన లావాదేవీలను సభ్యులందరికీ వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా సంఘ అధ్యక్షునిగా పైడిపెల్లి మల్లేశం, ఉపాధ్యక్షులుగా మాధన రాజేందర్ పాలకవర్గ సభ్యులుగా కళ్యాణం శ్రీనివాస్, మాధన మహేష్ చంద్ర, మాతంగి మహేష్, బరిగేలా నవీన్ లను సభ్యులందరూ ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది . ఈ కార్యక్రమంలో సమితి అధ్యక్షులు మాధన వీరయ్య గారు, ఉపాధ్యక్షులు చౌదరి పర్శరాములు, వివిధ సంఘాల అధ్యక్షులు, సమితి గణకులు, సంఘ గణకులు మరియు పాలకవర్గ సభ్యులు వేల్పుల రమేష్, సంపంగి సంపత్ కుమార్, గుర్రం సత్యనారాయణ, దుండే మోహన్, బింగి రాజు . సంఘ సభ్యులు పాల్గున్నారు.

# నీట్-2026 పరీక్ష ఏర్పాట్లను పకడ్బందీగా నిర్వహించాలి

## -రాష్ట్ర ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి రామకృష్ణారావు




**చురకలు ప్రతినిధి, మంచిర్యాల, జూన్ 6 :** రాష్ట్రంలో నీట్-2026 పరీక్ష ఏర్పాట్లను పకడ్బందీగా నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి రామకృష్ణారావు అన్నారు. శనివారం హైదరాబాద్ నుండి అదనపు డి జి పి మహేష్ భగవత్, పౌరసరఫరాల కమిషనర్ స్టీఫెన్ రవీంద్ర, ఇతర ఉన్నతాధికారులతో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లు, సి.పి.లు, ఇతర అధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా నీట్-2026 పరీక్ష నిర్వహణ ఏర్పాట్లు, వరి ధాన్యం కొనుగోలు, జూన్ 9న సికింద్రాబాద్ పరేడ్ మైదానంలో నిర్వహించనున్న రాష్ట్ర ముఖ్యమంత్రి సభ అంశాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా జూన్ 21వ తేదీన జరగనున్న నీట్-2026 పరీక్షకు 24 పట్టణాలలో 208 పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని, 72 వేల 956 మంది విద్యార్థులు హాజరు కానున్నారని, ఇందుకు తగిన ఏర్పాట్లతో సిద్ధంగా ఉండాలని తెలిపారు. పరీక్ష నిర్వహణకు పకడ్బందీగా బందోబస్తు ఏర్పాటు చేయాలని, రాష్ట్ర, జిల్లా సమన్వయ కమిటీలు అందుకు అనుగుణంగా పని చేయాలని తెలిపారు. సోషల్ మీడియాలో వచ్చే వదంతులపై తక్షణమే స్పందించాలని, వదంతులు వ్యాప్తి కాకుండా చూడాలని తెలిపారు. ప్రభుత్వ సంస్థలలో మాత్రమే పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేయాలని, పరీక్ష కేంద్రాలలో సి సి కెమెరాలు ఏర్పాటు చేయాలని, అంతర్జాతీయ యోగా దినోత్సవం దృష్ట్యా పరీక్ష నిర్వహణకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని తెలిపారు. పరీక్ష రోజున ప్రశ్న పత్రాల తరలింపు, అభ్యర్థుల రిజిస్ట్రేషన్, బయోమెట్రిక్ వెరిఫికేషన్, అభ్యర్థుల తనిఖీ, బందోబస్తు తదితర ఏర్పాట్లను ఎలాంటి ఇబ్బందులు లేకుండా చేపట్టాలని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా ఇప్పటి వరకు 71 లక్షల మెట్రిక్ టన్నుల వరి ధాన్యం కొనుగోలు చేసి 4 వేల 488 వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను మూసి వేయడం జరిగిందని తెలిపారు. ఇప్పటి వరకు 10 లక్షల 58 వేల మంది రైతుల ఖాతాలలో 13 వేల 577 కోట్ల రూపాయల కనీస మద్దతు ధర జమ చేయడం జరిగిందని, మిగిలిన ధాన్యాన్ని కూడా త్వరితగతిన కొనుగోలు చేసి కొనుగోలు ప్రక్రియ ఎలాంటి ఆటంకాలు లేకుండా పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. రాష్ట్రంలోని ప్రతి మండల మహిళా సమాఖ్యకు 1 చొప్పున 553 బస్సులను మంజూరు చేయడం జరిగిందని, ఈ బస్సులను జూన్ 9వ తేదీన సికింద్రాబాద్ లోని పరేడ్ గ్రౌండ్స్ లో రాష్ట్ర ముఖ్యమంత్రి చేతుల మీదుగా మహిళా సమాఖ్య సభ్యులకు లాంఛనంగా అందజేయడం జరుగుతుందని తెలిపారు. ఈ సభకు సంబంధించిన ఏర్పాట్లు, సభకు మహిళా సమాఖ్య సభ్యుల తరలింపుపై ఆయా జిల్లాల గ్రామీణ అభివృద్ధి అధికారులు, ఆర్ టి సి రీజినల్ మేనేజర్లు సమన్వయంతో పని చేసి సభను విజయవంతం చేయాలని తెలిపారు. జూన్ 12న రాష్ట్రంలోని పాఠశాలల పునః ప్రారంభానికి విద్యార్థులకు అందజేయవలసిన యూనిఫామ్ లతో సిద్ధంగా ఉండాలని తెలిపారు. అదనపు డి జి పి మాట్లాడుతూ పరీక్షా కేంద్రాలలో సి సి కెమెరాలు ఏర్పాటు చేయడం జరుగుతుందని, సోషల్ మీడియాలో అసత్య ప్రచారాలకు ఎప్పటికప్పుడు స్పందించి చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. మహిళా అభ్యర్థుల తనిఖీలో మహిళ కానిస్టేబుల్ అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ జిల్లాలో 1204 మంది అభ్యర్థులు నీట్-2026 పరీక్షకు హాజరు కానున్నారని, పరీక్ష నిర్వహణ కొరకు జిల్లాలో 5 కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని, పరీక్షకు సంబంధించి అన్ని ఏర్పాట్లను సిద్ధం చేసుకొని విజయవంతంగా నిర్వహించేందుకు అధికారుల సమన్వయంతో చర్యలు తీసుకుంటామని తెలిపారు. జిల్లాలో వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవడం జరుగుతుందని, వర్షాల దృష్ట్యా కొనుగోలు కేంద్రాలలో టార్పాలిన్లు అందుబాటులో ఉంచడం జరిగిందని, రవాణా సంబంధిత ఏర్పాట్లు చేయడం జరిగిందని, తడిసిన ధాన్యాన్ని వెంటనే బాయిల్డ్ రైస్ మిల్లులకు తరలించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిసిపి భాస్కర్, జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి.రాములు, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి కిషన్, జిల్లా విద్యా శాఖాధికారి లలిత, జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి బ్రహ్మారావు, పౌర సరఫరాల శాఖ జిల్లా మేనేజర్ శ్రీకళ, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందజేసిన ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి



**చురకలు ప్రతినిధి హుజురాబాద్ జూన్ 6 :** హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి శనివారం హుజురాబాద్ మండలశీ లబ్ధిదారుల ఇండ్లకు నేరుగా సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అంద జేశారు. మండలంలోని కాట్రపల్లి, పెద్దపాపయ్యపల్లి,కందుగుల, ధర్మరాజు పల్లి, జూపాక, చెల్పూర్, రంగాపూర్, పోతిరెడ్డిపేట గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఆపద సమయంలో ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న పేద మరియు మధ్యతరగతి కుటుంబాలకు సీఎంఆర్ఎఫ్ ఎంతో అండగా నిలుస్తోందని అన్నారు. ప్రజలకు అవసరమైన ప్రతి సంక్షేమ పథకం అందేలా నిరంతరం కృషి చేస్తున్నామని, నియోజకవర్గ ప్రజల సంక్షేమం కోసం ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటామని తెలిపారు. లబ్ధిదారులు తమకు ఆర్థిక సహాయం అందించినందుకు ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎస్సీ కార్పొరేషన్ బండ శ్రీనివాస్, ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం చైర్మన్ కొండల్ రెడ్డి, ఇరుమల్ల సురేందర్ రెడ్డి పార్టీ నాయకులు, సర్పంచ్, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# ఉపసర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడిగా ఒడ్నాల శ్రీనివాస్



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ జూన్ 6 :** కమాన్‌పూర్ మండల ఉపసర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడిగా నాగారం గ్రామ ఉపసర్పంచ్ ఒడ్నాల శ్రీనివాస్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. తెలంగాణ రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఆదేశాల మేరకు శనివారం కమాన్‌పూర్ మండల కేంద్రంలో నిర్వహించిన ఉపసర్పంచ్‌ల ప్రత్యేక సమావేశంలో ఈ ఎన్నిక జరిగింది. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సయ్యద్ అన్వర్ ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో హాజరైన ఉపసర్పంచ్‌లు ఒడ్నాల శ్రీనివాస్ పేరును ప్రతిపాదించి ఏకగ్రీవంగా మద్దతు తెలపడంతో ఆయన అధ్యక్షుడిగా ఎంపికయ్యారు. ఒడ్నాల శ్రీనివాస్ ఎన్నిక పట్ల పలువురు ప్రజాప్రతినిధులు, రాజకీయ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సయ్యద్ అన్వర్ ఆయనను శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఉపసర్పంచ్‌ల సమస్యల పరిష్కారం, గ్రామాల అభివృద్ధికి ఆయన నాయకత్వం దోహదపడుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. అధ్యక్షుడిగా ఎన్నికైన అనంతరం ఒడ్నాల శ్రీనివాస్ మాట్లాడుతూ, తనపై నమ్మకం ఉంచి బాధ్యతలు అప్పగించిన రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్‌బాబు, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి దుద్దిళ్ల శ్రీను బాబు, తోటి ఉపసర్పంచ్ లకు,మండల కాంగ్రెస్ నాయకత్వానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఉపసర్పంచ్‌ల హక్కుల పరిరక్షణ, గ్రామాల అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారానికి సమిష్టిగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ లు చొప్పరి శేఖర్,కొత్తపల్లి సతీష్,మహమ్మద్ రఫీక్ సోహెల్,అంబిర్ రాజేందర్,గడ్డం రాజ్ మహేందర్,ముత్తం శ్యామ్ సుందర్,ఆర్కటి సౌందర్య-అంజి,మండల కాంగ్రెస్ నాయకులు అంబిర్ శ్రీనివాస్ ,మల్యాల మహేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# రామగుండం కమిషనరేట్ కే గర్వకారణం




## -సిపి అంబర్ కిషోర్ ఝు

**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ జూన్ 6 :**

రామగుండం పోలీస్ కమిషనరేట్ కే మహిళా కానిస్టేబుల్ కూరపాటి శ్రీలత పేరు తేవడం గర్వకారణమని రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝ అన్నారు. జాతీయస్థాయి పోలీస్ క్రీడల్లో ఆమె బ్రాంజ్ మెడల్ సాధించగా శనివారం రోజున కమిషనరేట్లో మహిళా కానిస్టేబుల్ శ్రీలతకు పోలీస్ కమిషనర్ ఘన సన్మానం చేశారు. 3వ ఆలిండియా పోలీస్ స్పోర్ట్స్ మీట్‌లో యోగా విభాగంలో బ్రాంజ్ మెడల్ సాధించి రామగుండం పోలీస్ కమిషనరేట్‌కు గౌరవం తీసుకువచ్చిన కమాన్ పూర్ పోలీస్ స్టేషన్ లో పనిచేస్తున్న పెద్దపల్లి జోన్‌కు చెందిన మహిళా కానిస్టేబుల్ శ్రీలతను శనివారం రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిశోర్ ఝా ఘనంగా సత్కరించారు. ఇటీవల హర్యానా రాష్ట్రంలోని కర్నాల్‌లో మే 23, 2026న నిర్వహించిన 3వ ఆలిండియా పోలీస్ స్పోర్ట్స్ మీట్‌లో 35 నుంచి 45 సంవత్సరాల వయో విభాగంలో జరిగిన యోగా పోటీల్లో శ్రీలత ప్రతిభ కనబర్చి బ్రాంజ్ మెడల్ కైవసం చేసుకున్నారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ ఆమెకు అభినందనలు తెలియజేసి, భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించి శాఖకు మరింత పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో గోదావరిఖని ఏసీపీ మడత.రమేష్, కమాన్‌పూర్ ఎస్ఐ కొట్టే ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# చిక్కాలకు పుత్రశోకం

## -తీవ్ర అస్వస్థతకు గురైన చిక్కాల రామారావు



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డి పేట జూన్ 06 :** సిరిసిల్ల సెస్ చైర్మన్ చిక్కాల రామారావు కుమారుడు చిక్కాల అశ్విన్‌రావు బ్రెయిన్ స్ట్రోక్‌తో దుర్మరణం చెందాడు. దీంతో చిక్కాల రామారావు తీవ్ర అస్వస్థతకు గురై హైదరాబాదులోని ఓ ప్రైవేట్ హాస్పిటల్లో చికిత్స పొందుతున్నారు. రామారావు కుమారుడు గత కొంతకాలంగా డిప్రెషన్లో ఉన్నట్లు తెలుస్తోంది. ఇవాళ బిపి ఎక్కువ కావడంతో వెంటనే హాస్పిటల్లో చేర్పించి చికిత్స అందిస్తుండగా మృతి చెందాడు.. సమాచారం తెలుసుకున్న జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షులు తోట ఆగయ్య ఉద్యమకారుడు అందె సుభాష్ ఇతర నేతలు కలిసి హైదరాబాద్ తరలి వెళ్లారు. కాగా మృతదేహాన్ని స్వగ్రామమైన కందికట్కూరుకు తీసుకొస్తారని సమాచారం.

# తెలంగాణ అమరుడు గుండా నాగరాజు



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ (మంథని)జూన్ 6 :** తెలంగాణ అమరవీరుడు గుండా నాగరాజు 13వ వర్ధంతి సందర్భంగా మంథని పట్టణంలోని బస్టాండ్ ఎదురుగా గల గుండా నాగరాజు గారి విగ్రహానికి మంతని పట్టణ ఆర్యవైశ్య సంఘం మరియు జిల్లా అధ్యక్షులు నల్మాసు ప్రభాకర్ ఆధ్వర్యంలో జరిగిన వర్ధంతి ని పురస్కరించుకొని గుండ నాగరాజు గారి విగ్రహానికి పూలమాల వేసిన సందర్భంగా ఈ కార్యక్రమంలో విద్యార్థి నాయకుడు బెజ్జంకి డిగంబర్, మంతని పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు కౌన్సిలర్ ఎల్లంకి వంశీ ,పిఎసిఎస్ డైరెక్టర్ రావికంటి సతీష్ మరియు ఓల్లాల అశోక్ లతోపాటు ఆర్యవైశ్య సంఘం పెద్దలందరూ పాల్గొనడం జరిగింది.